TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9000281049

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 247 | శనివారం 29-08-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3 /-

ప్రచురణ వివాదంలో

# సోనియా ఆత్మకథ..

- స్పందించిన పెంగ్విన్ ఇండియా
- సోనియా గాంధీ ఆత్మకథ 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్'
- పుస్తక ప్రచురణపై వస్తున్న వార్తలు అవాస్తవం: పెంగ్విన్
- కంటెంట్ మార్పుల కారణంగా వైదొలిగినట్లు వచ్చిన వార్తలపై ఖండన
- పుస్తకంపై కొన్ని చర్చలు జరిపామని పెంగ్విన్ వెల్లడి
- కొన్ని కారణాలతో ప్రచురణ బాధ్యతలు తీసుకోలేదని స్పష్టత
- రచయితతో జరిగిన రహస్య చర్చలపై వ్యాఖ్యానించబోమని ప్రకటన
- 544 పేజీల ఆత్మకథ నవంబరు 10న విడుదల కానుంది
- తన జీవిత జ్ఞాపకాలను పంచుకోవడం అంత సులువు కాలేదని సోనియా వ్యాఖ్య

2లో



# ఉజ్బెకిస్థాన్, కిర్గిస్థాన్‌లకు మోదీ

## రేపట్నుంచీ నాలుగు రోజుల విదేశీ పర్యటన

- ఆగస్టు 29--సెప్టెంబరు 1 వరకు నాలుగు రోజుల విదేశీ పర్యటన
- తొలుత ఉజ్బెకిస్థాన్‌లో తాష్కెంట్ పర్యటన
- అధ్యక్షుడు మిర్జియోయెవ్‌తో ద్వైపాక్షిక చర్చలు
- వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇంధనం, విద్యపై చర్చ
- అనంతరం కిర్గిస్థాన్‌లో ఎస్‌సీవో సదస్సు
- పుతిన్‌తో ప్రత్యేక భేటీకి అవకాశం
- ఎస్‌సీవో ప్లీనరీలో మోదీ ప్రసంగం
- నోమాడ్ గేమ్స్ ప్రారంభ వేడుకల్లో పాల్గొననున్న మోదీ



దిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ద్వైపాక్షిక, బహుపాక్షిక సమావేశాలకు సిద్ధమవుతున్నారు. ఈ నెల 29 నుంచి సెప్టెంబరు 1 వరకు ఉజ్బెకిస్థాన్, కిర్గిస్థాన్‌లలో మోదీ పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా కిర్గిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరిగే షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సులో పాల్గొని, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో మోదీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ఈ భేటీలో ఇరు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక సంబంధాలను నేతలిద్దరూ సమగ్రంగా సమీక్షించనున్నారని విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి సిబీ జార్జ్ తెలిపారు. కిర్గిస్థాన్ అధ్యక్షుడు సాదిర్ జాపరోవ్ ఆహ్వానం మేరకు ఎస్‌సీవో సదస్సుకు హాజరవుతున్న మోదీ చివరిరోజు ప్లీనరీలో ప్రసంగిస్తారు. ఎస్‌సీవో దేశాల ఇతర నేతలతో కలిసి ఆరో వరల్డ్ నోమాడ్ గేమ్స్ ప్రారంభ వేడుకలకు మోదీ హాజరవుతారు. ఎస్‌సీవో సదస్సుకు పుతిన్‌తోపాటు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తదితరులు హాజరయ్యే అవకాశముంది. 2017 నుంచి భారత్ పూర్తిస్థాయి సభ్య దేశంగా ఉన్న ఈ శిఖరాగ్ర సదస్సు 25వ

2లో

భారత్‌కు రానున్న 'జావెలిన్'..

## భుజంపై నుంచే శత్రువుకు గురి..!



- అమెరికాతో జావెలిన్ క్షిపణుల కొనుగోలు ఒప్పందం
- ఒప్పందంపై భారత సైన్యం సంతకం
- కొనుగోలు చేసే క్షిపణుల సంఖ్య, ధర వివరాలు వెల్లడి కాలేదు
- జావెలిన్ యాంటీ ట్యాంక్ గైడెడ్ మిస్సైల్
- భుజంపై నుంచి ట్యాంకులపై ప్రయోగించే సామర్థ్యం
- రియాక్టివ్ ఆర్మర్‌ను ఛేదించి ట్యాంకులను ధ్వంసం చేయగలదు
- రేథియాన్, లాక్‌హీడ్ మార్టిన్ అభివృద్ధి

భారత అమ్ముల పొదిలో మరో అస్త్రం చేరనుంది. అధునాతన జావెలిన్ క్షిపణులను కొనుగోలు చేసేందుకు అమెరికాతో భారత్‌కు ఒప్పందం కుదిరింది. ఈ విషయాన్ని మన దేశంలోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ శుక్రవారం వెల్లడించారు. ఇరు దేశాల మధ్య సమర్థవంతమైన ద్వైపాక్షిక రక్షణ భాగస్వామ్యాన్ని ఈ ఒప్పందం ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.యూఎస్ ఫారిన్ మిలిటరీ సేల్స్ ప్రక్రియలో భాగంగా ఈ క్షిపణుల కొనుగోలుకు సంబంధించిన అంగీకార పత్రాలపై భారత సైన్యం తాజాగా సంతకం చేసింది.

2లో

# పరకాల వివాదం తర్వాత. సీఎం నివాసానికి మంత్రి కొండా సురేఖ

- రక్షాబంధన్ సందర్భంగా సీఎం రేవంత్‌కు రాఖీ కట్టిన కొండా సురేఖ, సీతక్క
- పరకాల వివాదం తర్వాత సీఎం నివాసానికి తొలిసారి సురేఖ
- రేవంత్‌కు మూడోసారి రాఖీ కట్టానని సురేఖ వెల్లడి
- పండుగ వేళ రాజకీయ వ్యాఖ్యలు చేయనని స్పష్టం
- మహిళల అండ సీఎంకు ఎప్పుడూ ఉంటుందని వ్యాఖ్య
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డితో విభేదాలు
- కుమార్తె సుస్మిత వ్యాఖ్యలపై కాంగ్రెస్‌లో చర్చ
- సురేఖకు పీసీసీ క్రమశిక్షణా కమిటీ నోటీసులు ఇచ్చింది



హైదరాబాద్: రక్షా బంధన్ సందర్భంగా మంత్రులు కొండా సురేఖ, సీతక్క ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి రాఖీ కట్టారు. పరకాల వివాదం తర్వాత కొండా సురేఖ.. సీఎం నివాసానికి వెళ్లడం ఇదే తొలిసారి. సీఎంతో భేటీ అనంతరం కొండా సురేఖ మీడియాతో మాట్లాడకుండానే అక్కడి నుంచి వెళ్లి పోయారు. సీఎం రేవంత్‌రెడ్డికి బంగారు రాఖీ కట్టిన తర్వాత.. ఆమె నివాసంలో కొండా సురేఖ మీడియాతో మాట్లాడారు. "సీఎం రేవంత్‌రెడ్డికి మూడోసారి రాఖీ కట్టా. నేను అందరికీ సోదరినే. పండుగ వాతావరణంలో ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయను. ముఖ్యమంత్రికి మహిళల అండ ఎప్పుడూ ఉంటుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే శక్తి ఆయనకు ఇవ్వాలని దేవుడిని కోరుకున్నా. ఆడబిడ్డల ఆశీర్వాదాలు సీఎంకు ఎప్పుడూ ఉండాలని కోరుకున్నా" అని తెలిపారు.

## ఆయిల్‌పామ్ సాగు విస్తరణ కార్యక్రమం వేగవంతం చేయాలి:

- రైతులకు సకాలంలో ఆయిల్‌పామ్ మొక్కల సరఫరా
- వ్యవసాయ యాంత్రీకరణతో సాగు ఖర్చులు తగ్గించేలా చర్యలు
- పనిముట్ల ఎంపిక, పంపిణీ ప్రక్రియ వేగవంతం
- యాంత్రీకరణ రాయితీని నేరుగా రైతుల ఖాతాల్లో జమ
- ఆగస్టులో ఇప్పటివరకు 1.17 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా
- ఫెర్టిలైజర్ యాప్‌పై రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశం
- రైతు వేదికలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుపై సమీక్ష



2లో

# 'అదృష్టమంటే ఇదేనేమో'..

## లక్కీ డ్రాలో ఆసక్తికర ఘటన



2లో

హైదరాబాద్‌లోని క్యూర్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం నిర్మించనున్న ఇందిరమ్మ టవర్స్‌లో ఫ్లాట్ల కేటాయింపునకు లక్కీడ్రా ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్‌దేవుపల్లి లక్ష్మీగూడలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. లక్కీ డ్రా టోకెన్‌ను ఓ బాలుడితో తీపించగా.. ఆ చిన్నోడి కుటుంబానికే ఇల్లు వరించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ వీడియోను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. పేదల సొంతింటి కల తీర్చాలనే ఈ ప్రభుత్వ సంకల్పానికి, దేవుడి ఆశీస్సులు తోడైనట్టు చిన్నోడు తీసిన లక్కీ డ్రాలో వారి కుటుంబానికే (జరపుల లక్ష్మి) టోకెన్ రావడం తమ అందరినీ ఆనందానికి, ఆశ్చర్యానికి గురిచేసిందని మంత్రి పేర్కొన్నారు.

# చెత్త రహిత మున్సిపాలిటీలే లక్ష్యం:

## మంత్రి పొంగూరు నారాయణ



2లో

- 150 లక్షల టన్నుల లెగసీ వేస్ట్ తొలగింపు
- అక్టోబర్ 2 నాటికి పనులు పూర్తి కావాలి
- 6 ప్లాంట్లతో వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి
- డంపింగ్ యార్డుల రహితంగా రాష్ట్రం

రాష్ట్రంలో లెగసీ వేస్ట్ తొలగింపు, ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్ల ఏర్పాటు పనులపై పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వం వదిలి వెళ్లిన 150 లక్షల టన్నుల లెగసీ వేస్ట్‌ను యుద్ధప్రాతిపదికన తొలగిస్తున్నామని తెలిపారు. భూమిపైన ఉన్న చెత్తను ఇప్పటికే తొలగించామని, భూమి లోపల ఉన్న వ్యర్థాలను కూడా అక్టోబర్ 2 నాటికి పూర్తిగా తొలగించాలని అధికారులను ఆదేశించారు.

# మేం చేసిన పనుల క్రెడిట్‌ను చోరీ చేసే వ్యక్తి జగన్: మంత్రి లోకేశ్

## జగన్‌పై లోకేశ్ విమర్శలు

- పనుల క్రెడిట్‌ను జగన్ చోరీ చేస్తున్నారని లోకేశ్ విమర్శ
- వెలిగొండ ప్రాజెక్టును పనులు పూర్తికాకుండానే ప్రారంభించారని ఆరోపణ
- డీఎస్సీపై జగన్‌కు చర్చకు రావాలని సవాల్
- ఈ ఏడాది, వచ్చే ఏడాది డీఎస్సీ నిర్వహిస్తామని వెల్లడి
- వైకాపా హయాంలో తప్పులకు కొందరు జైలుకు వెళ్తున్నారని వ్యాఖ్య



2లో

## రాయదుర్గంలో ఎకరం ధర రూ.269 కోట్లు..

## ప్రభుత్వానికి కాసుల పంట

TGIIC

INCLUSIVE • INDUSTRY READY • SUSTAINABLE

2లో

# సంపాదకీయం

## మార్కుల కోసం మాతృభాషపై నిర్లక్ష్యమా?!

నేడు రాష్ట్రంలో చాలామంది పిల్లలు తెలుగు మాట్లాడుతున్నారు కానీ, చదవలేరు, రాయలేరు. పుట్టినప్పటి నుంచి అమ్మ మాట వింటూ, అమ్మ భాష మాట్లాడుతూ




పెరిగిన విద్యార్థులు చదువులో మాత్రం మాతృ భాష తెలుగును పక్కన పెడుతున్నారు. ఇంటర్మీడియట్‌లో ఎక్కువ మార్కులు సాధించాలన్న ఉద్దేశంతో చాలామంది తల్లిదండ్రులు, విద్యాసంస్థలవారు కూడా విద్యార్థులను తెలుగుకు బదులుగా సంస్కృతం లేదా ఇతర భాషలను రెండో భాషగా ఎంచుకొమ్మని ప్రోత్సహిస్తున్నారు.
తెలుగును రెండో భాషగా తీసుకుంటే పరీక్షలో బాగా రాసినా కూడా తక్కువ మార్కులే వస్తాయనీ, అదే సంస్కృతాన్ని ఎంచుకుంటే ఎక్కువ మార్కులు వస్తాయనీ విద్యార్థులు భావిస్తున్నారు. ఇది విద్యార్థుల తప్పు కాదు. తల్లిదండ్రుల తప్పు అని కూడా అనలేము. ఈ విషయంలో మనం మొత్తం విద్యా వ్యవస్థ తీరుపైనే పునరాలోచించాల్సిన అవసరం ఉంది. ?ఇంటర్మీడియట్‌లో సెకండ్ లాంగ్వేజ్ ఆప్షన్ తెలుగు లేకుండా చేయడం వల్ల ఈ పరిస్థితి వచ్చింది.
ఆంధ్రప్రదేశ్‌లో 2025--26 విద్యాసంవత్సరానికి సంబంధించి పదో తరగతి ఫలితాలను చూస్తే తెలుగు భాషలో విద్యార్థులు ఎంతగా వెనుకబడిపోతున్నారన్నది తెలుస్తుంది. మొత్తం 6,17,827 మంది పరీక్ష రాస్తే.. ఫెయిల్ అయిన విద్యార్థులు 91,150 మంది. ఇందులో తెలుగులో ఫెయిల్ అయిన విద్యార్థులు 37,679. మరోపక్క ఇంగ్లీష్‌లో 8,771 మంది, హిందీలో 1,436 మంది మాత్రమే ఫెయిలయ్యారు. విద్యార్థులు మాతృభాషలోనే వెనుకబడుతున్నారంటే, అది కేవలం విద్యార్థుల సమస్య కాదు. తెలుగు ప్రశ్న పత్రాలు రూపుదిద్దే, మూల్యాంకనం చేసే సరళినే మార్చాల్సిన అవసరం ఉంది.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ మూల్యాంకన మార్గదర్శకాల ప్రకారం సంస్కృత ప్రశ్నలకు తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో సమాధానాలు రాసే అవకాశం ఉండటంతో 100కి 99 మార్కులు సాధించడం సులభమవుతోందన్న అభిప్రాయం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఉంది. 90శాతం ప్రైవేట్ కళాశాలలు తెలుగును ఒక ద్వితీయ భాషగా అందించడం లేదు. ఇది మారాలి. పదో తరగతి వరకు అన్ని బోర్డుల్లో తెలుగును తప్పనిసరిగా బోధించినప్పుడు, ఇంటర్మీడియట్ స్థాయిలో సంస్కృతానికి ఇంత ప్రాధాన్యం ఎందుకు? ఇంటర్‌లో రెండో భాషగా తెలుగు, హిందీ, ఉర్దూ వంటి భాషలను ఎంచుకునే విద్యార్థులకు ఒక విధమైన మార్కుల విధానం, సంస్కృతం ఎంచుకునే

## పరకాల వివాదం తర్వాత.

## సీఎం నివాసానికి మంత్రి కొండా సురేఖ

మొదటిపేజీ తరువాయి
ఏం జరిగిందంటే?
ఇటీవల.. ములుగు, పరకాలలో జరిగిన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అయితే ఈ కార్యక్రమాల్లో వరంగల్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తోన్న కొండా సురేఖ పాల్గొనలేదు. ముఖ్యమంత్రి పర్యటనలో స్థానిక మంత్రి పాల్గొనకపోవడం చర్చనీయాంశమైంది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని మంత్రి కొండా సురేఖ తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. తమ వర్గీయులను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మరోవైపు పరకాల బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి వచ్చే ఎన్నికల్లో రేవూరి ప్రకాశ్‌రెడ్డిని భారీ ఆధిక్యతతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో రేవూరే అభ్యర్థి అన్న సంకేతం ఇచ్చినట్లయ్యింది. ఇది జరిగిన మరుసటి రోజే కొండా సురేఖ కుమార్తె పరకాల నియోజకవర్గంలోని గీసుకొండలో సభ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిపైన, స్థానిక ఎమ్మెల్యేపైన తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేయడంతో పాటు వచ్చే ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీచేస్తానని చెప్పారు. సుస్మిత చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్లు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రిపై చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యవహారంలో పీసీసీ క్రమశిక్షణా కమిటీ మంత్రి కొండా సురేఖకు నోటీసు ఇవ్వగా, కుమార్తె చేసిన ఆరోపణలకు తానెలా బాధ్యురాలిని అవుతానని సమాధానం ఇచ్చారు. క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులివ్వడంతోనే పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో సీఎం నివాసానికి కొండా సురేఖ వెళ్లడం చర్చనీయాంశంగా మారింది.

## ఆసుపత్రిలో చేరిన వైకాపా నేత అంబటి రాంబాబు



హైదరాబాద్: వైకాపా నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో చేరారు. పరీక్షలు చేసిన వైద్యులు ఆయనకు యాంజియోప్లాస్టీ చేసి స్టెంట్ వేశారు. ప్రస్తుతం అంబటి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## మేం చేసిన పనుల క్రెడిట్‌ను చోరీ చేసే వ్యక్తి జగన్: మంత్రి లోకేశ్

మొదటిపేజీ తరువాయి
ఒంగోలు: తాము చేసిన పనుల క్రెడిట్‌ను చోరీ చేసే వ్యక్తి జగన్ అని మంత్రి లోకేశ్ విమర్శించారు. వెలిగొండ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయకుండా అప్పట్లోనే ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. ఒంగోలులో మంత్రి లోకేశ్ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా వైకాపాపై విమర్శలు గుప్పించారు. డీఎస్సీపై చర్చించేందుకు ఎక్కడికైనా వస్తా.. సిద్ధమా? అని వైకాపా అధినేత జగన్‌కు సవాల్ విసిరారు. ఈ ఏడాది.. వచ్చే ఏడాది సైతం డీఎస్సీ నిర్వహిస్తామన్నారు. వైకాపా హయాంలో చేసిన తప్పులకు కొందరు జైళ్లకు వెళుతున్నట్లు మంత్రి లోకేశ్ చెప్పారు. వైకాపా ప్రభుత్వ హయాంలో బీసీలను అనేక ఇబ్బందులకు గురిచేసినట్లు తెలిపారు. తమ పార్టీ నేతలు, కార్యకర్తలపై దొంగ కేసులు పెట్టారన్నారు. కార్యకర్తలు తమను సంప్రదిస్తే దొంగ కేసులు ఎత్తివేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఒంగోలులో పోతురాజు కాలువ బాగుచేసే బాధ్యత తీసుకుంటానన్నారు. దామచర్ల జనార్దన్ గెలిచాక ఒంగోలు రూపురేఖలు మారాయన్నారు. ఈ నగరంలో నీటి కొరత ఉందని.. అమృత్ ద్వారా సమస్య పరిష్కరించనున్నట్లు లోకేశ్ తెలిపారు.

## 'అదృష్టమంటే ఇదేనేమో'..

మొదటిపేజీ తరువాయి
"ఇలాంటి సందర్భాలు చాలా అరుదు. చిన్న పిల్లలు దేవుళ్లతో సమానం. చిన్నారులు స్వచ్ఛమైన మనసు కలిగినవారు. ఆ దేవుడి ఆశీర్వాదం, ప్రభుత్వ సహకారంతో వారి కల నెరవేరుతున్నందున ఆ కుటుంబం సొంతింటిలో జీవితాంతం చల్లగా బతకాలని, ఆ ఆడబిడ్డను ఆశీర్వదించాను" అని పేర్కొంటూ వీడియోను షేర్ చేశారు.
మరోవైపు, నేటి నుంచి ఈ నెల 31వ తేదీ వరకు 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సుమారు 8 వేల ఫ్లాట్లకు లక్కీడ్రా నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రోజుకు నాలుగు నియోజకవర్గాల చొప్పున ఈ ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో 480 ఫ్లాట్లకు 600 మంది లబ్ధిదారులను లక్కీడ్రా ద్వారా ఎంపిక చేస్తామని, అనంతరం అధికారులు క్షేత్రస్థాయిలో తుది పరిశీలన చేస్తారన్నారు. వీరిలో ఎవరైనా అనర్హులుగా తేలితే మిగిలిన 120 మందిలోని అర్హులకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. క్యూర్ పరిధిలో తొలి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి పొంగులేటి తెలిపారు. మరో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు ప్రక్రియ పూర్తయిందని, ఆయా నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం సెప్టెంబర్ 3వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని వెల్లడించారు.

## రాయదుర్గంలో ఎకరం ధర రూ.269 కోట్లు..

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో భూముల ధరలు మరోసారి రికార్డు సృష్టించాయి. రాయదుర్గంలో ఎకరం భూమి ధర ఏకంగా రూ.269 కోట్లు పలికింది. వారం క్రితం ఇక్కడే ఎకరం ధర రూ.264 కోట్లు పలకగా, తాజాగా దాని పక్కనే ఉన్న ప్లాట్‌లో ఎకరానికి రూ.269 కోట్లు పలకడం విశేషం. రాయదుర్గం సర్వే నంబరు 83/1లోని 5.38 ఎకరాలకు తాజాగా టీజీఐఐసీ వేలం నిర్వహించింది. కనీస ధర రూ.175 కోట్లుగా నిర్ణయించింది. రూ.10 కోట్లు ముందస్తుగా చెల్లించిన వారికి ఆన్‌లైన్ వేలంలో పాల్గొనేందుకు అవకాశం కల్పించారు. దీంతో పలు రియల్ ఎస్టేట్ సంస్థలు వేలంలో పోటీపడ్డాయి. చివరికి వంశీరాం బిల్డర్స్ ఎకరానికి రూ.269 కోట్ల చొప్పున 5.38 ఎకరాలను కొనుగోలు చేసింది. దీంతో టీజీఐఐసీ కాసుల పంట పండినట్లైంది. ఈ వేలం ద్వారా ప్రభుత్వానికి సుమారు రూ.1,447 కోట్లు సమకూరాయి.

## ఆయిల్‌పామ్ సాగు విస్తరణ కార్యక్రమం వేగవంతం చేయాలి:

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణ కార్యక్రమం మరింత వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. రైతుల్లో పెరుగుతున్న ఆసక్తికి అనుగుణంగా మొక్కల లభ్యత పెంచడంతోపాటు సకాలంలో మొక్కలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సచివాలయంలో వ్యవసాయ, సహకార శాఖల పరిధిలోని పలు అంశాలపై ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ పురోగతి, ఆయిల్‌పామ్ సాగు విస్తరణ, రసాయన ఎరువుల లభ్యత, యూరియా సరఫరా, ఇబ్బందులు, వ్యవసాయ యాంత్రీకరణ, రైతు వేదికలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు తదితర అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. రైతులకు వ్యవసాయ పనులు సులభతరం చేయడంతోపాటు సాగు ఖర్చులు తగ్గించేందుకు అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రైతులకు అందించాల్సిన పనిముట్లను ఖరారు చేసినట్లు తెలిపారు.
రైతుల అవసరాలకు అనుగుణంగా పనిముట్లను ఎంపిక చేసి పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈసారి యాంత్రీకరణ పథకం కింద అందించే రాయితీ నిధులు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. యూరియా సరఫరాలో ఇబ్బందులు లేవని.. కేంద్రం ప్రవేశపెట్టిన ఫెర్టిలైజర్ యాప్ ద్వారా వచ్చే సమస్యలు పరిష్కరిస్తూ రైతులకు యూరియా సరఫరా చేస్తున్నామని మంత్రి తుమ్మల తెలిపారు. ఆగస్టు సరఫరా ప్రణాళికలో భాగంగా 1.50 లక్షల మెట్రిక్ టన్నులకు గాను 1.17 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి తెప్పించగలిగామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఫెర్టిలైజర్ యాప్ వినియోగం, యాప్‌లో బుకింగ్, లభ్యత, కొనుగోలు ప్రక్రియ వంటి అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను తుమ్మల ఆదేశించారు.

## ప్రచురణ వివాదంలో సోనియా ఆత్మకథ..

మొదటిపేజీ తరువాయి
కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తన జీవిత ప్రయాణంపై 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పేరిట ఆత్మకథను తీసుకువస్తోన్న సంగతి తెలిసిందే. దీని ప్రచురణకు సంబంధించి నెట్టింట ఓ వార్త చక్కర్లు కొట్టింది. కంటెంట్ మార్పు విషయంలో వచ్చిన విభేదాల కారణంగా పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ ఇండియా ఈ పుస్తక ప్రచురణ నుంచి వైదొలిగినట్లు ప్రచారం జరిగింది. దీంతో ఈ ఊహాగానాలపై పెంగ్విన్ ఇండియా తాజాగా స్పందించింది. ఆ వార్తలు అవాస్తవమని తెలిపింది.
"'బిలాంగింగ్' పుస్తకానికి భారత్‌లో పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ ఇండియా ప్రచురణకర్త కాదు. ఈ పుస్తకంలో ప్రతిపాదించిన మార్పులను చేసేందుకు రచయిత తిరస్కరించినందుకే మేం బుక్ పబ్లిష్ చేయకూడదని నిర్ణయించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇవి వాస్తవ పరిణామాలకు భిన్నంగా ఉన్నాయి. ఒక, ప్రచురణకర్తగా వాస్తవాలను సరిచూసుకోవడం మా బాధ్యత. అందుకు అవసరమైతే రచయితలకు కొన్ని సిఫార్సులు కూడా చేస్తుంటాం. ఇది పబ్లిషింగ్ ప్రక్రియలో సాధారణ ప్రక్రియే. ఈ పుస్తకం విషయంలోనూ మేం కొన్ని చర్చలు జరిపాం. ఆ సమయంలో ప్రచురణకు ఆసక్తిగా ఉన్నప్పటికీ.. కొన్ని కారణాల వల్ల ఆ బాధ్యతలను తీసుకోలేదు. అయితే, ఇక్కడ రచయితతో జరిగిన రహస్య చర్చలపై మేం వ్యాఖ్యానించబోం" అని పెంగ్విన్ ఇండియా తమ ప్రకటనలో పేర్కొంది.

**న్యూయార్క్‌లో భాగవత్ పర్యటనపై రాద్ధాంతం**

'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పేరిట సోనియా గాంధీ 544 పేజీల ఆత్మకథ నవంబరు 10న పాఠకుల ముందుకు రానుంది. "నా జీవితాన్ని అక్షరబద్ధం చేయడమంటే నా మనసు లోతుల్లో దాచుకున్న జ్ఞాపకాల దొంతరలను విడమర్చడం, అనుభవాలను పంచుకోవడమే. నా జీవితం గురించి రాయడం నాకు అంత సులువు కాలేదు" అని సోనియా (రాశీఅఋ +ఘఅస్త్రఱ) ఇప్పటికే పేర్కొన్నారు. భారత్ 'నాకు చెందిన అందమైన దేశం' అని ఆమె అభివర్ణించారు.

## ఉజ్బెకిస్థాన్, కిర్గిస్థాన్‌లకు మోదీ

మొదటిపేజీ తరువాయి
కిర్గిస్థాన్ కంటే ముందు 29, 30 తేదీల్లో ఉజ్బెకిస్థాన్‌లో ప్రధాని పర్యటిస్తారు. ఆ దేశ అధ్యక్షుడు షౌకత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మేరకు తాష్కెంట్‌కు వెళతారు. ఇది ఉజ్బెకిస్థాన్‌లో మోదీకి నాలుగో పర్యటన. తాష్కెంట్‌లో మిర్జియోయెవ్‌తో మోదీ ప్రతినిధి స్థాయి చర్చలు జరపనున్నారు. భారత్ – ఉజ్బెకిస్థాన్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ చర్చల ప్రధాన ఉద్దేశం. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, డిజిటల్ కనెక్టివిటీ, ఇంధనం, విద్య, ప్రజల మధ్య సంబంధాలు వంటి అంశాలపై ఇరు దేశాల నేతలు చర్చించనున్నారు. తాష్కెంట్‌లో శాస్త్రి మెమోరియల్, తాష్కెంట్ స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్‌లోని మహాత్మాగాంధీ కేంద్రాన్ని మోదీ సందర్శించనున్నారు.

## భారత్‌కు రానున్న 'జావెలిన్'..

మొదటిపేజీ తరువాయి
అయితే, ఒప్పందం లో భాగంగా ఎన్ని క్షిపణులను మన దేశం కొనుగోలు చేస్తోంది..? మొత్తం ఖర్చెంత..? అన్న వివరాలు ఇంకా తెలియరాలేదు.

**ఏంటీ 'జావెలిన్' ప్రత్యేకత..?**

జావెలిన్ (జీుజవశ్రీఱఅ వీఱంంఱశ్రీవం).. ట్యాంక్ విధ్వంసకర క్షిపణి (ఏటీజీఎం–యాంటీ ట్యాంక్ గైడెడ్ మిసైల్). దీనిని భుజంపై నుంచి శత్రు ట్యాంకుల పైకి గురిపెట్టి ప్రయోగించవచ్చు. దీనిలో 3.7 అడుగుల క్షిపణి, డిస్పోజబుల్ లాంచ్ ట్యూబ్, కమాండ్ కంట్రోల్ యూనిట్ ఉంటాయి. వాస్తవానికి ట్యాంక్‌పైకి విధ్వంసకర ఆయుధాలను ప్రయోగించినప్పుడు.. ఆ ప్రదేశం నుంచి పొగ, వేడి వెలువడతాయి. ప్రత్యర్థులు హీట్ సెన్సర్లతో వాటిని గుర్తిస్తారు. కానీ, జావెలిన్‌లో తొలుత ట్యూబ్ నుంచి ఓ మోటర్ క్షిపణిని బయటకు కొంతదూరం విసురుతుంది. ఆ తర్వాత క్షిపణి మోటార్ పనిచేయడం మొదలుపెట్టి లక్ష్యం వైపు దూసుకెళుతుంది. దీనిని కంప్యూటర్‌తో నియంత్రిస్తారు. దీంతో కచ్చితంగా జావెలిన్‌ను ఎక్కడినుంచి ప్రయోగించారో శత్రువుకు అర్థం కాదు. ఈ లోపు ప్రయోగించిన వారు సురక్షిత ప్రదేశంలో దాక్కోవచ్చు.
రియాక్టివ్ ఆర్మర్ రక్షణ కవచాలను ఛేదించి.. ట్యాంకును ధ్వంసం చేసేలా దీనిలో రెండు దశల్లో పేలుడు పదార్థాలను అమర్చారు. తొలిదశలో కవచాన్ని ఛేదించి.. ఆ తర్వాత దశలో వార్‌హెడ్ ట్యాంక్‌ను ధ్వంసం చేస్తుంది. వీటిని అమెరికాకు చెందిన రక్షణరంగ దిగ్గజాలు రేథియాన్, లాక్‌హీడ్ మార్టిన్ సంస్థలు అభివృద్ధి చేశాయి. వీటి ఉత్పత్తి చాలా క్లిష్టమైన, ఖరీదైన వ్యవహారం. వీటి ధర దాదాపు 2 లక్షల డాలర్ల వరకూ ఉంటుందని అంచనా.

**ఉక్రెయిన్‌కు దేవదూత..**

రష్యాతో పోరులో ఉక్రెయిన్ ఈ క్షిపణులను విపరీతంగా వినియోగించింది. మాస్కోకు చెందిన పలు యుద్ధ ట్యాంకులను పేల్చేసింది. వీటి నుంచి తప్పించుకోవడం రష్యాకే సవాల్‌గా మారిందంటే.. వీటి సామర్థ్యాన్ని అర్థం చేసుకోవచ్చు. అప్పట్లో ఈ క్షిపణులను ఉక్రెయిన్ వాసులు 'దేవదూత'తో పోల్చారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే మెరుగైన ఫలితాలు

మొదటిపేజీ తరువాయి

**కీ-పెర్ఫామెన్స్ ఇండికేటర్లు**

నియోజకవర్గాల విజన్ ప్లాన్ అమలులో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల పాత్ర అత్యంత కీలకమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రూపొందించుకున్న కీ–పెర్ఫామెన్స్ ఇండికేటర్లకు అనుగుణంగా ఆయా రంగాల్లో వృద్ధి నమోదు చేసేలా పనిచేయాలని ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. ఈ ప్రణాళికలో యంగ్ ప్రొఫెషనల్స్, నాలెడ్జ్ పార్టనర్లు, స్వర్ణ కార్యాలయాల సిబ్బంది కీలక బాధ్యత పోషిస్తారని, వీరంతా వినూత్నంగా ఆలోచించి ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు నియోజకవర్గాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

**సాంకేతికత వినియోగం**

స్థానికంగా ఉండే వనరుల లభ్యత ఆధారంగా నియోజకవర్గాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వివిధ అంశాలకు సంబంధించిన సమగ్ర వివరాలు అందించేందుకు డేటా లేక్ సిద్ధం చేశామని, అందుబాటులో ఉన్న సమాచారాన్ని విశ్లేషించుకోవడంతో పాటు పూర్తి స్థాయిలో సరికొత్త టెక్నాలజీని వినియోగించుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిస్థితులకు తగినట్లుగా విజన్ ప్లాన్‌ను సమర్థవంతంగా అమలు చేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.
జవాబుదారీ సమీక్షలు
నియోజకవర్గాల యాక్షన్ ప్లాన్ అమలుపై ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో జరిగే సమీక్షలు మొక్కుబడిగా కాకుండా, ప్రజలకు పూర్తిగా జవాబుదారీగా ఉండేలా నిర్వహించాలని సూచించారు. లబ్ధిదారులకు కేవలం నగదు సాయం అందించడమే కాకుండా, వారిని ఆర్థికంగా నిలబెట్టి సాధికారత వైపు నడిపించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రజలకు వివరించే బాధ్యత ప్రజాప్రతినిధులదేనని పేర్కొన్నారు.
ఆర్థిక సాధికారత
పీ4 ప్రాజెక్టు ద్వారా సమాజంలోని పేదలకు అవసరమైన సంపూర్ణ చేయూత అందిస్తున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు. పేదరిక నిర్మూలనకు పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ ప్రతి పేద కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రతి నియోజకవర్గంలో తలసరి ఆదాయం పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని, అనుమతులు పొందుతున్న పరిశ్రమలు క్షేత్రస్థాయిలో గ్రౌండ్ అయ్యేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో సహకరించాలని ఆదేశించారు. ఉద్యోగుల సామర్థ్యం పెంచేందుకు ఇప్పటికే 1.50 కోట్ల ఆన్‌లైన్ కోర్సులు పూర్తి చేసినట్లు తెలిపారు.
విద్యా, వైద్య సంస్కరణలు
పేద, మధ్యతరగతి కుటుంబాలకు విద్య, వైద్యం భారం కాకూడదనే ఉద్దేశంతో సంజీవని, తల్లికి వందనం వంటి వినూత్న పథకాలను తీసుకొచ్చామని ముఖ్యమంత్రి వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా ప్రమాణాలు పెంచడం వల్ల అదనంగా లక్ష మంది విద్యార్థులు చేరారని, ఇది పేదలపై ఆర్థిక భారాన్ని తగ్గించిందని పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సాంప్రదాయ ధోరణి వీడి సరికొత్త ఆలోచనలతో ప్రజా సమస్యలకు మెరుగైన పరిష్కారాలు చూపాలని కోరారు.
ప్రజా భాగస్వామ్యం
పాలనా యంత్రాంగంలో ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయం అత్యంత కీలకమని, అన్ని స్థాయిల్లో పొలిటికల్ గవర్నెన్స్ సమర్థవంతంగా అమలవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయాల్లో ప్రజలను భాగస్వాములను చేసినప్పుడే అత్యుత్తమ ఫలితాలు వస్తాయని, భోగాపురం ఎయిర్‌పోర్టు సహా మెగా డీఎస్సీ నిర్వహణే ఇందుకు నిదర్శనమని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి పయ్యావుల కేశవ్, ఉన్నతాధికారులు పీయూష్ కుమార్, వీఆర్ అలపర్తి పాల్గొన్నారు.

## చెత్త రహిత మున్సిపాలిటీలే లక్ష్యం:

మొదటిపేజీ తరువాయి

**వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు**

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న 6 వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల ద్వారా ఏ రోజు చెత్తను ఆ రోజే విద్యుత్‌గా మారుస్తామని మంత్రి వివరించారు. ఈ ప్లాంట్లు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చే వరకు ఘన వ్యర్థాల నిర్వహణ కోసం ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్లను వేగవంతంగా నెలకొల్పుతున్నామని స్పష్టం చేశారు.



**శాశ్వత పరిష్కారం**

ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్ల పనులను వేగవంతం చేసి అక్టోబర్ 2 నాటికి వ్యర్థాలను అక్కడికే తరలించాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి ఏపీని డంపింగ్ యార్డ్ రహిత మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ సమీక్షలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీ సునీల్ కుమార్ రెడ్డి, కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాఖీ బంధంతో మరింత బలపడిన అన్నాచెల్లెళ్ల అనుబంధం

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు రాఖీ కట్టిన మాజీ చైర్మన్ నామాల ఉమా**

వేములవాడ / ఆగస్టు 28 ప్రజదివాస్



రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని వేములవాడ మున్సిపల్ మాజీ చైర్మన్, సెస్ డైరెక్టర్ నామాల ఉమా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం వేములవాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధం ప్రతిఫలించింది. ఈ సందర్భంగా నామాల ఉమా ఆది శ్రీనివాస్‌కు రాఖీ కట్టి స్వీట్లు తినిపించారు. అనంతరం ఇద్దరూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ రక్షాబంధన్ పండుగ విశిష్టతను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయతలు, పరస్పర బాధ్యతలకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అని అన్నారు. సమాజంలో కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే ఈ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. రక్షాబంధన్ సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది.

# రెండో దశ ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక వేగవంతం చేయాలి: విప్ ఆది శ్రీనివాస్

**- అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా చర్యలు**

వేములవాడ / ఆగస్టు 28 ప్రజాదివాస్

ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో దశ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కథలాపూర్, మేడిపల్లి, భీమారం మండలాల ఎంపీడీవోలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన పథకం అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా ఇందిరమ్మ ఇళ్ల రెండో దశ ఎంపిక ప్రక్రియ పురోగతితో పాటు 16వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై అధికారులతో చర్చించారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమన్వయం చేసుకుంటూ అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని సూచించారు. ఎంపిక ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా పారదర్శకంగా వ్యవహరించి అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం తొలి దశలో వేములవాడ నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరయ్యాయని, రెండో దశలో మరో 2,000 ఇళ్లు మంజూరైనట్లు ఆది శ్రీనివాస్ తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అనంతరం 16వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం,



గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించారు. గ్రామాల అవసరాలకు అనుగుణంగా నిధులను ప్రణాళికాబద్ధంగా వినియోగించి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆది శ్రీనివాస్ కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

వేములవాడ / ఆగస్టు 28 ప్రజాదివాస్



వేములవాడ పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు.. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా అనేక మంది నిరాశ్రయులకు సొంత ఇల్లు నిర్మాణం చేసుకోవడం ఆనందకరమని ఆయన అన్నారు..

# వేములవాడ గోశాలలో కోడెల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**- వర్షాలతో బురదగా మారిన మట్టి ప్రదేశం పునరుద్ధరణ పనులు ముమ్మరం**
**- ఆది శ్రీనివాస్ ఆదేశాలతో మెరుగైన సౌకర్యాల కల్పనకు చర్యలు**

వేములవాడ / ఆగస్టు 28 ప్రజాదివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన తిప్పాపూర్ గోశాలలో కోడెల సంక్షేమం కోసం ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. కోడెల ఆరోగ్యం, సంరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ గోశాలలో మట్టి ప్రదేశం అభివృద్ధి పనులను వేగవంతంగా కొనసాగిస్తున్నారు. గోశాలలోని కోడెలు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతిరోజూ కొంత సమయం మట్టిలో సంచరించేలా ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో గోశాలలో సిమెంట్ రహదారులతో పాటు ప్రత్యేక మట్టి



ప్రదేశాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఆ ప్రాంతం బురదమయంగా మారి కోడెల సంచారానికి ఇబ్బందిగా మారింది. దీంతో కోడెలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జేసీబీ, ట్రిప్పర్ వాహనాల సహాయంతో నాణ్యమైన మొరం, మట్టిని తరలించి ప్రదేశాన్ని సమతలీకరించే పనులు చేపట్టారు. మూడో రోజు కూడా ఈ పనులు కొనసాగుతున్నాయి. కోడెలు సౌకర్యవంతంగా తిరిగేందుకు అనువైన వాతావరణాన్ని కల్పించే దిశగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గౌరవ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) రమాదేవి గారు గోశాల అధికారులకు పలు సూచనలు చేశారు. గోశాలలోని పశువుల ఆరోగ్యం, పరిశుభ్రత, సంరక్షణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. దేవస్థానం గోశాలలో కోడెల సంక్షేమం, పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణకు అధికారులు నిరంతరం చర్యలు చేపడుతూ ఆదర్శవంతమైన నిర్వహణకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ వివరాలను ఆలయ పబ్లిక్ రిలేషన్స్ అధికారి (పీఆర్వో) పెరిక శ్రీనివాస్ వెల్లడించారు.

# చెట్లకు 100 రాఖీలు కట్టిన చిన్నారి ప్రకృతి బ్లెస్సి

**- సొంత అన్న కంటే ముందే చెట్లకే రక్షణ బాధ్యత: పర్యావరణ ప్రేమను చాటిన పద్మశ్రీ అవార్డు గ్రహీత**

కోనరావుపేట / మండలం ఆగస్టు 28

రక్షాబంధన్ పండుగను పురస్కరించుకుని పర్యావరణ ప్రేమికురాలు, పద్మశ్రీ వనజీవి హరిత అవార్డు గ్రహీత చిన్నారి ప్రకృతి బ్లెస్సి (10) చెట్లకు రాఖీలు కట్టి పర్యావరణ పరిరక్షణపై తన ప్రేమాభిమానాలను చాటుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన పర్యావరణ ప్రేమికుడు 'ప్రకృతి ప్రకాష్' కుమార్తె అయిన బ్లెస్సి, ప్రస్తుతం బద్దెనపల్లి గురుకులంలో ఏడో తరగతి చదువుతోంది. చిన్నతనం నుంచే తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ పర్యావరణ సేవలో తనదైన ముద్ర వేసి 'ఐ రేంజ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్' సాధించింది. గత ఏడేళ్లుగా స్వయంగా కాగితాలతో రాఖీలు తయారు చేసి చెట్లకు కడుతున్న బ్లెస్సి, ఈసారి కూడా రెండు రోజుల పాటు శ్రమించి 100 కాగితపు రాఖీలను సిద్ధం చేసింది. శుక్రవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా తన ఇంటి ఆవరణలోని చెట్లతో పాటు, హరితహారంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలకు ఈ రాఖీలను కట్టి రక్షణగా నిలుస్తామని చాటింది. తండ్రితో కలిసి విత్తన బంతులు (రావవస ధీశ్రీశ్రీం) తయారు చేసి అటవీ ప్రాంతాల్లో వెదజల్లుతూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తోంది. మనం పుట్టినప్పటి నుంచి కన్నుమూసే వరకు ఉచితంగా ప్రాణవాయువును అందిస్తూ కాపాడుతున్న చెట్లే మనకు అసలైన రక్ష అని, అందుకే తన సొంత



సోదరుడి కంటే ముందే ప్రతి ఏటా చెట్లకే రాఖీలు కడుతున్నానని చిన్నారి ప్రకృతి బ్లెస్సి తెలిపింది. రాఖీ పండుగ వేళ ప్రతి ఒక్కరూ చెట్లకు రాఖీలు కట్టి, వాటిని కాపాడుతామని ప్రతిజ్ఞ చేయాలని కోరింది.

# వేములవాడ రాజన్న ఆలయానికి మినీ టాటా ఏస్ వాహనం విరాళం

**- రాజన్న దేవస్థానానికి రూ.7.25 లక్షల వాహనాన్ని అందించిన తెలంగాణ గ్రామీణ బ్యాంక్**

వేములవాడ / ఆగస్టు 28 ప్రజాదివాస్




వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో సుమారు రూ. 7.25 లక్షల విలువైన మినీ టాటా ఏస్ వాహనాన్ని విరాళంగా అందజేశారు. బ్యాంక్ చైర్మన్ శ్రీ సి. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రీజినల్ మేనేజర్ శ్రీ చి. రాజా నరేంద్ర ఈ వాహనాన్ని ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (డీఈఓ) ప్రతాప నవీన్ కుమార్, ఈఈ శ్రీ రాజేష్‌లకు అధికారికంగా అందజేయగా, అనంతరం వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సేవా కార్యక్రమాలకు ఉపయోగపడేలా ఈ వాహనాన్ని సమర్పించినందుకు గానూ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన్, రీజినల్ మేనేజర్‌తో పాటు బ్యాంకు అధికారులకు ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్. రమాదేవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వివరాలను ఆలయ పబ్లిక్ రిలేషన్స్ అధికారి పెరిక శ్రీనివాస్ వెల్లడించారు.

# వి హెచ్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ముస్తాబాద్ / ఆగస్టు 28 ప్రజా దివాస్




ఆగస్ట్ 28న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి 19వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు. ఘనంగా నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ వికలాంగులకు 6000వేల పెన్షన్ వెంటనే అమలు చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి - ఎమ్మార్పీఎస్. వికలాంగుల సమస్యల కోసం అనునిత్యం ఎమ్మార్పీఎస్ ఉద్యమిస్తోంది. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి 19వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వి హెచ్ పి ఎస్ జిల్లా కన్వీనర్ సడిమెల శోభారాణి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమన్ని ఏర్పాటు చేసినము ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అవునురి ప్రభాకర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ 2007 ఆగస్ట్ 28న పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణమాదిగ సంఘాన్ని ఏర్పాటు చేశారు వికలాంగుల సమస్యల కోసం వారి సంక్షేమం కోసం సమాజంలో వారికి సమాన గౌరవం కోసం ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుంది అన్నారు అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల పెన్షన్ 6000వేలకి పెంచాలని డిమాండ్ చేశారు లేని పక్షాన మందకృష్ణమాదిగ నాయకత్వంలో పోరాటానికి దిగుతామని పిలుపు నిచ్చారు. అనంతరం వి హెచ్ పి ఎస్ జెండా ఆవిష్కరణ చేసి, కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నరు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కానాపురం లక్ష్మణ్ మాదిగ, ఎలగందుల బిక్షపతి మాదిగ, బదుగు లింగయ్య మాదిగ, శిరీష మాదిగ, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఐఎం పార్టీ ప్రజలకు అండగా నిలుస్తుంది

- ప్రజలు భయపడే అవసరం లేదు
- కోరుట్ల వార్డు నెంబర్ 2 హాజీపుర లో ఎస్.ఆర్.ఐ నోటీసులు పంపిణీ కార్యక్రమం
- ఎంఐఎం పట్టణ అధ్యక్షులు ఎం ఏ రఫీ ప్రసంగం .



ఆగస్టు 28 ప్రజాదివాస్
కోరుట్ల పట్టణంలో ఎస్.ఆర్. ఐ సర్వేలో ప్రజలకు వచ్చే నోటీసులకు ప్రజలు భయపడే అవసరం లేదుని, దానికి సమాధానం మన వద్ద ఉన్న సరైన ధ్రువపత్రాలు సమర్పించడం తో మన ఓటు హక్కును మనం కాపాడుకోగలమని, ఇట్టి విషయంపై ప్రజలకు ఎం.ఐ.ఎం పార్టీ అండగా నిలుస్తుందని వారికి పార్టీ తరపున సహాయ సహకారాలు ఉంటాయని ఏ ఒక్కరి ఓటు హక్కు పోకుండా చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని ఎం ఏ. రఫీ (ఎం.ఐ.ఎం) పార్టీ పట్ అధ్యక్షులు అభిప్రాయపడ్డారు, కోరుట్ల పట్టణంలోని రెండవ వార్డ్ హాజీపూర్ లో ఈరోజు వార్డు సభ నిర్వహించడం జరిగింది అందులో బూత్ లెవెల్ ఏజెంట్గా పాల్గొన్న ఆయన ప్రజలకు పార్టీ సహాయ సహకారాలు ఈ కష్టకాలంలో ఉంటాయని ఆయన అన్నారు, సవరణ ఓటర్ లిస్టులో ఎవరిదైనా పేరు నమోదు కాలేదని భయాందోళనకు గురి కాకూడదని వారికి ఎంఐఎం పార్టీ పూర్తి సహాయ సహకారం అందిస్తుందని దీనికిగాను హైదరాబాద్ నుండి పార్టీ తరఫున అనుభవంతో కూడిన అడ్వకేట్స్, ఎస్ ఐ ఆర్ ఎక్స్పర్ట్స్ వారి యొక్క సలహాల మేరకు కోరుట్ల ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించబోతున్నామని ఆయన అన్నారు, నోటీసులు అందిన వారు ఆయనను సంప్రదించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో పోలింగ్ బూత్ నెంబర్ 139, 140,144 లకు చెందిన బూత్ లెవెల్ ఆఫీసర్ (బి.ఎల్.ఓ) పి. పద్మ, సి.హెచ్. పుష్పలత, పి.రమాదేవి తమ పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ప్రజలకు నోటీసులు అందజేశారు,ఈ రకార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు వార్డ్ కౌన్సిలర్ భర్త ఎంఏ. వాసిద్ (కాంగ్రెస్ పార్టీ నాయకులు), మొహమ్మద్ వాసిఖ్ ఉర్రహ్మాన్ (భారతీయ రాష్ట్ర సమితి నాయకులు), వార్డ్ ఆఫీసర్ మహమ్మద్ అతిఖ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి రీ సర్వే పనులపై అదనపు కలెక్టర్ సమీక్ష
## రోవర్ యంత్రంతో భూముల సర్వే పరిశీలన

- రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని అధికారులకు ఆదేశం
- భూముల వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని సూచన

బోయినపల్లి మండలం / ఆగస్టు 28 ప్రజాదివాస్
బోయినపల్లి మండలం కొత్తపేట గ్రామంలో భూ భారతి కార్యక్రమం కింద చేపడుతున్న భూముల రీ సర్వే పనులను శుక్రవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోవర్ యంత్రం ద్వారా భూముల వివరాలను నమోదు చేసే విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా భూ భారతి కింద చేపడుతున్న రీ సర్వే పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియపై గ్రామ రైతులకు ముందస్తుగా అవగాహన కల్పించి, వారి సహకారంతో పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు.భూముల వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పూర్తి పారదర్శకతతో, పకడ్బందీగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. సర్వే ప్రక్రియలో రైతుల అభ్యంతరాలు, సందేహాలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.పరిశీలనలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్, తహసీల్దార్ షరీఫోద్దీన్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి నివాసంలో రాఖీ కట్టిన అడువాల జ్యోతి

- రక్షాబంధన్ సందర్భంగా ముఖ్యమంత్రి కి చెల్లెలిగా రాఖీ కట్టిన జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్





ఆగస్టు 28 ప్రజాదివాస్
రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి చెల్లెలిగా రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి ఆనందంగా జరుపుకున్నారు. తకుముందు శ్రావణ మాసం మూడవ శుక్రవారం సందర్భంగా హైదరాబాద్ జూబ్లీహిల్స్లోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో అడువాల జ్యోతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ సందర్భంగా అడువాల జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, సౌభాగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, సంతోషం నెలకొనాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని కోరుకున్నారు.

# ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు రాఖీ కట్టిన రాజన్న ఆలయ ఈవో రమాదేవి



వేములవాడ / ఆగస్టు 28 ప్రజాదివాస్
వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎల్. రమాదేవి రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఆయనకు పండుగ శుభాకాంక్షలు తెలిపి, స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దేవస్థానం ఈవోకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాజన్న ఆలయ అభివృద్ధికి మరియు భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ విషయాలను ఆలయ పబ్లిక్ రిలేషన్స్ అధికారి పెరిక శ్రీనివాస్ వెల్లడించారు.

# నా సోదరీ సోదరులందరికీ రక్షాబంధన్ పర్వదిన శుభాకాంక్షలు...!



ఆగస్టు 28 ప్రజాదివాస్
రాఖీ అంటే కేవలం మణికట్టుకు కట్టే దారం కాదు...అది అన్నాచెల్లెళ్ల మధ్య ఉండే అనుబంధానికి ప్రతీక...అక్కాతమ్ముళ్ల మధ్య ఉండే ఆప్యాయతకు నిదర్శనం...కష్టకాలంలో నేనున్నానంటూ ఇచ్చే భరోసాకు గుర్తు...జీవితాంతం తోడుగా నిలిచే ప్రేమకు ప్రతిరూపం జనగామ గడ్డపై ప్రతి ఇంట్లో సోదర ప్రేమ వెల్లివిరియాలి...ప్రతి సోదరి ముఖంలో చిరునవ్వు ఉండాలి...ప్రతి సోదరుడి హృదయంలో బాధ్యత ఉండాలి...ప్రతి కుటుంబంలో సంతోషం, శాంతి, సౌభాగ్యం నిండాలి.ప్రజా జీవితంలో ఉన్న నాకు జనగామ నియోజకవర్గ ప్రజలందరూ ఒక కుటుంబంలా...మీ కష్టాల్లో, మీ సంతోషాల్లో మీతో కలిసి నడవడం నా బాధ్యతగా భావిస్తున్నాను.ప్రతి సోదరి తన అన్నలో భరోసాను చూడాలి...ప్రతి అన్న తన సోదరిలో ఆత్మీయతను చూడాలి...మన జనగామ ఒక కుటుంబంలా కలిసిమెలిసి ముందుకు సాగాలి.ఈ రక్షాబంధన్ సందర్భంగా జనగామ నియోజకవర్గంలోని ప్రతి సోదరి సోదరుడికి...ప్రతి కుటుంబానికి... ఆయురారోగ్యాలు, ఆనందం, ఐశ్వర్యం, సుఖసంతోషాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి (ఎమ్మెల్యే, జనగామ నియోజకవర్గం)

# వేములవాడ రాజన్న క్షేత్రంలో యజుర్వేద ఉపాకర్మ:
## భక్తిశ్రద్ధలతో నూతన యజ్ఞోపవీత ధారణ

- శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో వేడుకగా ఉపాకర్మ మహోత్సవం: పాల్గొన్న అనువంశిక అర్చకులు



వేములవాడ / ఆగస్టు 28 ప్రజాదివాస్
వేములవాడలోని శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ పౌర్ణమి మరియు గాయత్రీ జయంతిని పురస్కరించుకుని యజుర్వేద ఉపాకర్మ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. క్షేత్ర పరిధిలోని భీమేశ్వరాలయం వద్ద గల గాయత్రీ మండపంలో ఆలయ అనువంశిక అర్చకులందరూ ఒకేచోట చేరి శాస్త్రోక్తంగా ప్రాయశ్చిత్త పూజలు చేసి, నూతన యజ్ఞోపవీత ధారణ మహోత్సవాన్ని పూర్తి చేశారు. ఆలయం ఆవిర్భవించిన నాటి నుంచి అనువంశిక అర్చకులంతా ఏకతాటిపైకి వచ్చి సామూహికంగా ఉత్సర్జన ఉపాకర్మ క్రతువులను నిర్వహించుకోవడం ఇక్కడి ఆనవాయితీగా వస్తోంది. రక్షాబంధన్ పర్వదినంతో పాటు వేదోక్త ఉపాకర్మ మహోత్సవం ఒకే రోజు కలిసిరావడం ఎంతో విశేషమని పండితులు తెలిపారు. స్వామివారి కృపాకటాక్షాలతో ఆనువంశిక అర్చక కుటుంబాలకు సంబంధించిన బ్రాహ్మణ బృందమంతా ఏకమై ఈ పురాతన సంప్రదాయాన్ని నిరాటంకంగా కొనసాగిస్తున్నామని, శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు భక్తులందరికీ ఎల్లవేళలా కలగాలని ఆకాంక్షిస్తున్నామని అర్చకులు శ్రీ నమిలకొండ రాజేశ్వర శర్మ పేర్కొన్నారు. ఈ విషయాలను ఆలయ పబ్లిక్ రిలేషన్స్ అధికారి పెరిక శ్రీనివాస్ వెల్లడించారు

# రైతు కమిషన్ చైర్మన్ ను కలిసిన భూ రక్షణ సమితి నాయకులు



ఆగస్టు 28 ప్రజాదివాస్
హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ని మరియు కమిషన్ సభ్యులు భూమి సునీల్ కుమార్ ని తెలంగాణ భూ రక్షణ సమితి బృందం కలవడం జరిగినది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు మిద్దెపాక సిద్దులు, డా. మీసాల మల్లేష్, తాళ్లపెల్లి లింగం, నల్ల శ్రీశైలం, బోడిగే కర్ణాకర్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా 15 లక్షల కుటుంబాలకు సంబంధించిన 24 లక్షల ఎకరాల అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు ఇవ్వాలని కోరుతూ, ఆగస్టు 31న ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో జరిగే మహాధర్నాకు ఆహ్వానించారు.కమిషన్ చైర్మన్ సానుకూలంగా స్పందించి, రాష్ట్రంలోని అసైన్డ్ భూమి రైతుల పక్షాన, అసైన్డ్ భూములకు పూర్తి స్థాయి యాజమాన్య హక్కులు ఇవ్వాలని ప్రభుత్వానికి కమిషన్ తరపున నివేదిక గతంలోనే పంపానని తెలిపారు.

# డి జె ఎఫ్ జిల్లా అధ్యక్షునికి సన్మానం.

- చేర్యాల స్త్రీల బైబుల్ పాఠశాల ప్రిన్సిపాల్.
- సుశీల ధనంజయ రెడ్డి.



ఆగస్టు 28 ప్రజాదివాస్
ఇటీవల దళిత జర్నలిస్టుల ఫోరం సిద్దిపేట జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన చేర్యాల పట్టణానికి చెందిన కర్రోళ్ల నవజీవన్ ని చేర్యాల ఇండియా మిషన్ కాంపౌండ్ ఆవరణలో స్త్రీల బైబుల్ పాఠశాల ప్రిన్సిపాల్ సుశీల ధనుంజయ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సుశీల ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ జర్నలిజం అంటే సమాజంలో జరిగే నిజాలను, వార్తలు ప్రజలకు చేరవేయడం.ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభం లాంటిది జర్నలిజం. లోతుగా పరిశోధించి నిజాలు బయట పెట్టడం జర్నలిజం అని అన్నారు. సన్మానించిన సుశీల ధనుంజయ రెడ్డి కి నవజీవన్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దైవ సేవకులు ప్రభుదాస్, మాజీ ఉపసర్పంచ్ కోతి దాసు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గడిపే బాల నరసయ్య పాల్గొన్నారు.

# నేపాల్ విపత్తుపై కేంద్ర విదేశాంగ మంత్రికి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లేఖ

- భారత రాయబార కార్యాలయ అధికారులతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడిన వరంగల్ ఎంపీ డా.కడియం
- తెలంగాణ రాష్ట్రానికి చెందిన బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించాలి
- గల్లంతైన వారి కోసం గాలింపు ముమ్మరం చేయాలి
- బాధితులను స్వదేశానికి తరలించాలి

ఆగస్టు 28 ప్రజాదివాస్

నేపాల్‌లో తెలంగాణ రాష్ట్ర బాధితుల పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వారి యోగ క్షేమాలు తెలుసుకొని సహా ఏర్పాట్లపై సమీక్షిస్తున్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య నేపాల్‌లో సంభవించిన విపత్తు నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన పలువురు గాయపడటం, కొందరు మృతి చెందడం, మరికొందరు గల్లంతైన నేపథ్యంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌కి లేఖ పంపించారు. బాధితుల పరిస్థితి, వారి కుటుంబాల ఆందోళనలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.నేపాల్‌లోని భారత రాయబార కార్యాలయం, సంబంధిత కాన్సులర్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ తెలంగాణ రాష్ట్రానికి చెందిన గాయపడిన వారికి



తక్షణ వైద్య సహాయం, అవసరమైన చికిత్స, ఆసుపత్రి సదుపాయాలు, మందులు తదితర అత్యవసర సహాయాన్ని అందించాలని ఎంపీ డా. కడియం కావ్య కోరారు.అలాగే విపత్తులో మృతి చెందిన వారి మృతదేహాలను గుర్తించి, అవసరమైన అధికారిక ప్రక్రియలను వేగంగా పూర్తి చేసి, భద్రంగా స్వదేశానికి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మృతదేహాలను వారి స్వస్థలాలకు చేర్చే వరకు బాధిత కుటుంబాలకు అవసరమైన సహకారం అందించాలని కోరారు.

### గల్లంతైన వారి ఆచూకీ కోసం గాలింపు కొనసాగించాలి

ఇప్పటికీ ఆచూకీ తెలియని తెలంగాణకు చెందిన వారి కోసం నేపాల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ శోధన, సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. భారత రాయబార కార్యాలయం, నేపాల్ స్థానిక అధికారులు, రెస్క్యూ బృందాలు, సంబంధిత ఏజెన్సీలు గల్లంతైన వారి కుటుంబాలతో నిరంతరం సమన్వయం చేసుకునేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. భారత రాయబార కార్యాలయ అధికారులతోనూ ఫోన్‌లో మాట్లాడిన వరంగల్ ఎంపీ డా.కడియం కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌కి లేఖ పంపిన అనంతరం కాఠ్మాండూలోని భారత రాయబార కార్యాలయం ఉన్నతాధికారులతోనూ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. బాధితుల వివరాలు, సహాయక చర్యలు, గల్లంతైన వారి ఆచూకీ, మృతదేహాల గుర్తింపు, స్వదేశానికి తరలింపు వంటి అంశాలపై అధికారులతో చర్చించారు.బాధిత కుటుంబాలు తీవ్ర ఆందోళనలో ఉన్నందున వారికి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ, ప్రతి ఒక్కరి ఆచూకీ కోసం అన్ని విధాలా ప్రయత్నాలు కొనసాగించాలని ఎంపీ డా.కడియం కావ్య కోరారు.

### "ప్రతి బాధితుడికి అండగా నిలవాలి"

నేపాల్‌లో చిక్కుకున్న లేదా విపత్తు ప్రభావానికి గురైన తెలంగాణ ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించడంలో ఎలాంటి జాప్యం జరగకుండా కేంద్ర ప్రభుత్వం, భారత రాయబార కార్యాలయం, నేపాల్ అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. గాయపడిన వారికి వైద్యం, మృతుల మృతదేహాలను స్వదేశానికి తరలించడం, గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు పూర్తయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఎంపీ డా.కడియం కావ్య విజ్ఞప్తి చేశారు.

# సంకెనపెల్లిలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం





ఆగస్టు 28 ప్రజాదివాస్

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం సంకెనపెల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ( ఎం జి ఎన్ ఆర్ .ఇ .జి.ఎస్ ) నిధులతో సుమారు రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామపంచాయతీ భవనాలు ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడంతో పాటు, గ్రామ పాలనను సమర్థవంతంగా నిర్వహించేందుకు దోహదపడతాయని అన్నారు.ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు. సంకెనపెల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులను దశలవారీగా చేపట్టి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు

# ఫీజు బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

- బహుజనులకు విద్యను దూరం చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు
- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

ఆగస్టు 28 ప్రజాదివాస్

చుంచుపల్లి : రాష్ట్రంలోని పేద,బడుగు,బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు.మండలంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా సుమారు 14 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థుల చదువుకు ఈబకాయిల సమస్య తీవ్ర ఆటంకంగా మారిందన్నారు.ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు కావస్తున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొండివైఖరి అవలంబిస్తూ,విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమడుతున్నారని మండిపడ్డారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఇక్కడ దీక్షలు చేయడం మానేసి ఢిల్లీలో దీక్షలు చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు సుమారు రూ.1,500 కోట్లు విడుదల చేయించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని హితవు పలికారు.బీజేపీ నేతలు "ఫీజు బకాయి బీజేపీ లడాయి" అంటూ ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ,గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్,కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ..ఈ మూడు పార్టీలు ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాల విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు.బహుజనులు ఉన్నత విద్యను అభ్యసించడం ఈ పార్టీలకు ఇష్టం లేదని,విద్యను బహుజనులకు దూరం చేయడమే వాటి లక్ష్యంగా కనిపిస్తోందని విమర్శించారు.బహుజన విద్యార్థుల విద్యా



హక్కులను కాపాడుకునేందుకు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని యెర్రా కామేష్ పిలుపునిచ్చారు.ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని,లేనిపక్షంలో విద్యార్థుల పక్షాన జేబీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.
ఈకార్యక్రమంలో లిజేబీపీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,వినయ్,సోనూ,శంకర్‌లితదితరులు పాల్గొన్నారు.
5

# ధర్మారం నూతన ఎస్ఐగా ఎంబడి శ్రీకాంత్ బాధ్యతల స్వీకరణ

ఆగస్టు 28 ప్రజాదివాస్

పెద్దపల్లి జిల్లా ధర్మారం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా ఎంబడి శ్రీకాంత్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు




# నారా బ్రాహ్మణి హృదయపూర్వక అభినందనలు

- ప్రముఖ న్యాయవాది కురగంటి రాంబాబు

ఆగస్టు 28 ప్రజాదివాస్

నందిగామ విజయం అనేది ఒక్కరోజులో లభించేది కాదు దాని వెనుక ఎన్నో సంవత్సరాల కృషి పట్టుదల దూరదృష్టి నాయకత్వం ఉంటాయి అలాంటి విశిష్ట ప్రయాణానికి గుర్తింపుగా ఫార్చూనే ఇండియా 40 అండర్ 40 2026 జాబితాలో స్థానం సంపాదించుకున్న బ్రాహ్మణి గారికి హృదయపూర్వక అభినందనలు బ్రాహ్మణి గారి ఈ ఘనత కేవలం ఒక పురస్కారం లేదా ఒక జాబితాలో చోటు దక్కించుకోవడం మాత్రమే కాదు. తన ప్రతిభతో కృషితో ఆలోచనా విధానంతో ఒక ప్రత్యేకమైన గుర్తింపును సాధించుకున్నారనడానికి ఇది నిదర్శనం యువతకు ముఖ్యంగా యువ మహిళలకు ఆమె ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకం కష్టాలను అవకాశాలుగా మార్చుకుంటూ బాధ్యతలను విజయాలుగా మలుచుకుంటూ ముందుకు సాగడం నిజమైన నాయకత్వానికి నిదర్శనం బ్రాహ్మణి సాధించిన ఈ గుర్తింపు ఆమె ఇప్పటివరకు చేసిన కృషికి గౌరవం మాత్రమే కాదు భవిష్యత్తులో ఆమె సాధించబోయే మరెన్నో విజయాలకు ఒక అందమైన ఆరంభం అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే వివాహ వార్షికోత్సవం వంటి వ్యక్తిగతంగా ఎంతో ముఖ్యమైన రోజునే ఈ గొప్ప గుర్తింపు లభించడం ఒక కుటుంబానికి ఆనందాన్ని అభిమానించే వారందరికీ గర్వాన్ని కలిగించే సందర్భమిది బ్రాహ్మణి మరోసారి హృదయపూర్వక అభినందనలు మీ ప్రతిభకు లభించిన ఈ గుర్తింపు మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ప్రేరణ కావాలని మీ భవిష్యత్ ప్రయాణం మరింత



విజయవంతంగా అర్థవంతంగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను మీ విజయం ఎన్నో విజయాలకు స్ఫూర్తి కావాలి మీ ప్రయాణం మరెందరికో మార్గదర్శకం కావాలి మరెన్నో ఉన్నత శిఖరాలు మీ కోసం ఎదురుచూడాలి అని ఈ సందర్భంగా రాంబాబు శుభాకాంక్షలు తెలియజేశారు

# రక్షాబంధన్ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ కు రాఖీ కట్టిన సోదరీమణులు

ఆగస్టు 28 ప్రజాదివాస్



రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా ధర్మపురి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు స్థానిక కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని సోదరీమణులు మర్యాదపూర్వకంగా కలిసి రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోదరీమణులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే ఈ పర్వదినం ప్రతి కుటుంబంలో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. సోదరీమణుల ప్రేమాభిమానాలు, ఆశీర్వాదాలు తనకు ఎల్లప్పుడూ కొండంత అండగా ఉంటాయని మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు

# 30న జిల్లా స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలు

**- పోటీలకు ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్**

ఆగస్టు 28 ప్రజాదివాస్




యూనిటీ గోల్డ్స్ జిమ్ నిర్వాహకులు ఎండి. నూర్, ఎండి. జాకీర్, ఎండి.అమీర్ ఖాన్, ఎస్.కె.సల్మాన్ పాల్వంచ :ఈనెల 30వ తేదీన యూనిటీ గోల్డ్స్ జిమ్ ఆధ్వర్యంలో పాల్వంచ ఇంజనీరింగ్ అసోసియేషన్ హాల్ నందు జిల్లా స్థాయి ఎంకరేజ్ మెంట్ బెంచ్ ప్రెస్ పోటీలను నిర్వహిస్తున్నట్టు,ఈ పోటీలకు ముఖ్య అతిథిగా జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) రోహిత్ రాజ్ హాజరు కానున్నట్టు యూనిటీ గోల్డ్స్ జిమ్ నిర్వాహకులు ఎం.డి నూర్,ఎండి.జాకీర్,ఎండి.అమీర్ ఖాన్, ఎస్.కె.సల్మాన్ తెలిపారు.శుక్రవారం ప్రెస్ క్లబ్ నందు జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో పాల్వంచ పట్టణంలో మొట్టమొదటి సారి జిల్లా స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలను సబ్ జూనియర్స్,జూనియర్స్,సీనియర్స్,మాస్టర్స్ గా మొత్తం 9వెయిట్ కేటగిరీలలో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.ఉదయం 8 గంటలకు పోటీలను ప్రారంభించనున్నట్టు,జిల్లా లోని జిమ్ నిర్వాహకులు,క్రీడాకారులు వయస్సు ధృవీకరణ కోసం ఆధార్ కార్డు తీసుకొని ఉదయం 8 గంటల కల్లా ఇంజనీరింగ్ అసోసియేషన్ హాల్ ప్రాంగణానికి చేరుకొని పోటీలు విజయవంతం చేసేందుకు సహకరించాలని కోరారు.

# మీడియా పేరు చెప్పి రైతుని బెదిరించి...






**- 5000/ రూపాయలు దోపిడీ చేసిన ఇద్దరు అరెస్ట్..**

ఆగస్టు 28 ప్రజాదివాస్

అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రైతును మీడియా పేరుతో బెదిరించి 5000/ రూపాయలు బలవంతంగా లాక్కున్న ఘటనలో ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు నిందితులు 1).పండు కిరణ్ వయసు 29 దమ్మపేట టీ మీడియా ప్రెస్ రిపోర్టర్ మరియు 2)సయ్యద్ జానీ అహ్మద్ వయసు 39 దమ్మపేట గా గుర్తించారు ఈనెల 23./24.8.2026న తెల్లవారుజామున సమయంలో రామచంద్రపురం ఎక్స్ రోడ్డు సమీపంలో పొగాకు లోడు తో వెళ్తున్న ట్రాక్టర్



ప్రెస్ నోట్

అశ్వారావుపేట పోలీస్ స్టేషన్,
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ప్రెస్/ మీడియా పేరు చెప్పి రైతును బెదిరించి రూ.5,000/- దోపిడీ చేసిన ఇద్దరు అరెస్ట్..

అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రైతును మీడియా పేరుతో బెదిరించి రూ.5,000/- బలవంతంగా లాక్కున్న ఘటనలో ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులు 1). పండు కిరణ్ (29), దమ్మపేట, T Media Press Reporter మరియు 2). సయ్యద్ జానీ అహ్మద్ (39), దమ్మపేటగా గుర్తించారు.

ఈ నెల 23/24.08.2026 న తెల్లవారుజాము సమయంలో రామచంద్రాపురం X రోడ్ సమీపంలో పొగాకు లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను నిందితులు అడ్డగించి, తాము మీడియా ప్రతినిధులమని చెప్పి డ్రైవర్‌ను బెదిరించి డబ్బులు డిమాండ్ చేశారు. డ్రైవర్ Dial-112కు ఫోన్ చేయడానికి ప్రయత్నించగా, అతని సెల్‌ఫోన్‌ను లాక్కునే ప్రయత్నంలో తోపులాట జరిగింది. అనంతరం డ్రైవర్‌ను చంపుతామని బెదిరించి అతని వద్ద ఉన్న రూ.5,000/- నగదును బలవంతంగా లాక్కొని అక్కడి నుంచి పరారయ్యారు.

దర్యాప్తులో భాగంగా నిందితుల వద్ద నుంచి రూ.1,000/- నగదు, T Media Press ID కార్డు మరియు నేరానికి ఉపయోగించిన TVS Star City బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

మీడియా గుర్తింపు కార్డులను దుర్వినియోగం చేస్తూ బెదిరింపులు, అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అశ్వారావుపేట పోలీసులు హెచ్చరించారు.

– అశ్వారావుపేట పోలీసులు

ను నిందితులు అడ్డగించి తాము మీడియా ప్రతినిధులమని చెప్పి డ్రైవర్ను బెదిరించి డబ్బు డిమాండ్ చేశారు డ్రైవర్ దయల్ 112 కు ఫోన్ చేయడానికి ప్రయత్నించగా అతని సెల్ ఫోన్ లాక్కున్న ప్రయత్నంలో తోపులాట జరిగింది అనంతరం డ్రైవర్ను చంపుతా మని బెదిరించి అతని వద్ద ఉన్న 5000/ రూపాయల నగదును బలవంతంగా లాక్కొని అక్కడి నుంచి పరారయ్యారు దర్యాప్తులో భాగంగా నిందితుల వద్ద నుండి 1000/ రూపాయల నగదు టీ మీడియా ప్రెస్ ఐడీ కార్డు మరియు నేరానికి ఉపయోగించిన టీవీఎస్ స్టార్ సిటీ బైక్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు మీడియా గుర్తింపు కార్డులను దుర్వినియోగం చేస్తూ బెదిరింపులు. అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అశ్వరావుపేట పోలీసులు హెచ్చరించారు

# మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన : ధర్మారం మాజీ ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ బలరాం రెడ్డి

ఆగస్టు 28 ప్రజాదివాస్



రక్షాబంధన్ పర్వదినం పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం ప్యాక్స్ (పాక్స్ ) చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి సతీమణి, ధర్మారం మాజీ ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ బలరాం రెడ్డి శు క్రవారం రక్షాబంధన్ పండుగ సందర్భం పురస్కరించుకుని కరీంనగర్ లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కి రాఖీ కట్టి శు భాకాంక్షలు తెలియజేశారు ?ఈ సందర్భంగా సోదరభావాన్ని చాటుతూ, కొప్పుల ఈశ్వర్ సతీమణి స్నేహలత ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు

# పుసుకుంట చెక్‌పోస్ట్ వద్ద అక్రమ ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

ఆగస్టు 28 ప్రజాదివాస్

అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు అటవీ శాఖ అధికారులు చేపట్టిన తనిఖీల్లో ఇసుక లోడుతో వెళ్తున్న ఓ ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. పాల్వంచ అటవీ డివిజన్ పరిధిలోని దమ్మపేట అటవీ రేంజ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది.ఈ నెల 27న రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో పుసుకుంట చెక్‌పోస్ట్ వద్ద అటవీ సిబ్బంది వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో ఇసుక లోడుతో వస్తున్న ట్రాక్టర్‌ను అడ్డుకుని తనిఖీ చేయగా, ఇసుక రవాణాకు సంబంధించి ఎలాంటి చెల్లుబాటు అయ్యే అనుమతులు, పత్రాలు లేకపోవడం గుర్తించారు. దీంతో ఇసుక లోడుతో సహా ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని అటవీ శాఖ ఆధీనంలోకి తీసుకున్నారు.అక్రమ ఇసుక రవాణాపై చట్ట ప్రకారం కేసు నమోదు చేసి తదుపరి విచారణ, చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. దమ్మపేట అటవీ రేంజ్ పరిధిలో సహజ వనరుల అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్‌పోస్ట్‌ల వద్ద నిరంతరం వాహన తనిఖీలు నిర్వహించడంతో పాటు అనుమానాస్పద ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా కొనసాగిస్తామని వెల్లడించారు.అక్రమ రవాణాపై సమాచారం ఇవ్వాలి అనుమతులు లేకుండా ఇసుకను, అటవీ ప్రాంతాల నుంచి సహజ వనరులను తరలించడం చట్టవిరుద్ధమని దమ్మపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కే. శ్రీను తెలిపారు. ఎవరైనా అక్రమ ఇసుక లేదా అటవీ వనరుల రవాణాకు




పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిస్తే సమీప అటవీ శాఖ అధికారులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. అటవీ సంపద, సహజ వనరుల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.

# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం.. సర్పంచ్‌కు వాయనం అందించిన రాజేశ్వరి

ఆగస్టు 28 ప్రజాదివాస్



వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని ప్రజా ప్రెస్ క్లబ్ కోశాధికారిణి, నీలం వార్త పాత్రికేయురాలు నీలం రాజేశ్వరి శుక్రవారం తన నివాసంలో భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రత పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కుటుంబ సభ్యుల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు సమృద్ధిగా ఉండాలని ప్రార్థించారు. పూజా కార్యక్రమం అనంతరం స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవికి సంప్రదాయబద్ధంగా వాయనం అందించారు. వరలక్ష్మీ అమ్మవారి కృపతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఈ సందర్భంగా రాజేశ్వరి ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ వరలక్ష్మీ వ్రతం మహిళలకు అత్యంత పవిత్రమైన పండుగ అని, కుటుంబ సంక్షేమం, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాల కోసం అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించినట్లు తెలిపారు. పూజా కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, మహిళలు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# బషీర్‌బాగ్ అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ సంస్కరణలను అడ్డుకోవాలి

**సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్**

ఆగస్టు 28 ప్రజాదివాస్

26 ఏళ్ల క్రితం చంద్రబాబు ప్రభుత్వం విద్యుత్ చార్జీలను భారీగా పెంచి ప్రజలపై తీవ్ర భారం మోపిన సమయంలో కమ్యూనిస్టు పార్టీల పిలుపుతో అఖిలపక్షాల ఆధ్వర్యంలో ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. ఆ పోరాటంలో బషీర్‌బాగ్‌లో జరిగిన పోలీసుల కాల్పుల్లో రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డి, బషీర్ తదితరులు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. వారి త్యాగాల స్ఫూర్తితోనే ప్రజా వ్యతిరేక విద్యుత్ చార్జీల పెంపుపై పాలకులు వెనకడుగు వేయాల్సి వచ్చిందన్నారు.శుక్రవారం దమ్మపేటలోని సీఐటీయూ కార్యాలయంలో బషీర్‌బాగ్ విద్యుత్



అమరవీరుల సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా ప్రజలు ప్రాణాలకు తెగించి చేసిన పోరాటాల ఫలితంగానే నేడు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలవుతున్నాయని తెలిపారు.కేంద్రంలోని మోదీ ప్రభుత్వం బడా కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చేలా నూతన విద్యుత్ చట్టాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. నూతన విద్యుత్ సంస్కరణలు అమల్లోకి వస్తే విద్యుత్ ధరలను ఎప్పటికప్పుడు పెంచుకునే అవకాశం ప్రైవేట్, బహుళజాతి సంస్థలకు దక్కుతుందని అన్నారు. దీంతో వ్యవసాయ రంగానికి అందుతున్న ఉచిత విద్యుత్‌కు ముప్పు ఏర్పడటంతో పాటు పేదలు, సామాన్య వినియోగదారులకు అందుతున్న రాయితీలు, క్రాస్ సబ్సిడీలు కూడా తొలగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రజల నిత్యావసరమైన విద్యుత్ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను తిప్పికొట్టాలని అర్జున్ పిలుపునిచ్చారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు, కార్మికులు బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని నూతన విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, సత్యవతి, విక్రమ్, లీల, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి దేవాలయంలో రాఖీ పండగ సందర్భంగా అన్న ప్రసాదం

**- ముదిరాజ్ సంఘం పెద్దమ్మతల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం**

ఆగస్టు 28 ప్రజాదివాస్

ఆర్మూర్ పట్టణంలోని శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో రాఖీ పండుగ సందర్భంగా ప్రతి పౌర్ణమి నాడు ముదిరాజ్ సంఘం పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదాన్ని భక్తులకు అందజేయడం జరుగుతుంది. ఇట్టి అన్నదాన కార్యక్రమం ఈరోజుకు ఎనిమిదవ పౌర్ణమి సందర్భంగా అన్నదాతలు జిన్నా సుమన్ అపూర్వ దంపతులు పెద్దమ్మతల్లి ఆలయానికి చేసిన భక్తులందరికీ అన్నప్రసాదాన్ని అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో బుద్ధ సంఘం పెద్ద బజార్ అధ్యక్షులు బోండ్ల పెద్దలు ఆలయ అధ్యక్షులు గాజం మచ్చేందర్, వేముల, భోజన జక్కం, భూమన్న బోండ్ల, గోపి, జక్కం శేఖర్, జంగిల్ శ్రీనివాస్, నడిపి భోజన, సైదు రమేష్ మరియు భక్తులందరూ పాల్గొన్నారు.



ప్రజా దివాస్
TGTEL/25/A0827
తెలుగు దినపత్రిక
29-08-2026

### రాఖీ పౌర్ణమి పురస్కరించుకుని ధర్మపురి మాజీ ఎంపీపీ ꠸ మాజీ పాక్స్ చైర్మన్꠸ బుగ్గారం మండల తాజా ꠸ మాజీ జడ్పీటీసీ బాధినేని రాజేందర్ కి రాఖీ కట్టిన తన సోదరి శారద

ఆగస్టు 28 ప్రజాదివాస్



రాఖి పండుగ పర్వదినం పురస్కరించుకొని జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ ధర్మపురి మాజీ ఎంపీపీ, మాజీ ప్యాక్స్ చైర్మన్, బుగ్గార మండల మాజీ జడ్పిటిసి బాధనేని రాజేందర్ కు తన సోదరి శారద రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా బాధినేని రాజేందర్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో అనుబంధాలకు ప్రథమ ప్రాధాన్యతనిచ్చారని అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల అనుబంధానికి రాఖీ పౌర్ణమి నిదర్శనమన్నారు.రాఖీ పండుగ శుభ సందర్భంగా,తెలంగాణ,ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు

## ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే కుట్రలా?

– "ఆబాద్ పార్టీ" అధ్యక్షుడు హస్సన్ షేక్

ఆగస్టు 28 ప్రజాదివాస్



శుక్రవారం రోజు ఒక ప్రముఖ తెలుగు దినపత్రికలో "టీచర్లపై నిఘా" పేరుతో వచ్చిన కథనం రాష్ట్రంలోని లక్షకు పైగా ఉన్న ఉపాధ్యాయులను తీవ్ర మనోవేదనకు గురిచేసింది. నిబద్ధతతో పనిచేస్తున్న ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా, వారిని సమాజంలో (బదనాం) చిన్న చూపు చేసే విదముగా ఈ వార్తా కథనం ఉంది. నూటికి నూరు శాతం ఉపాధ్యాయులందరూ పరిపూర్ణంగా పనిచేస్తున్నారని ఎవరూ అనడం లేదే విధులను అలసత్వంగా తీసుకునే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడంలో అభ్యంతరం ఎవరికి లేదు. కానీ ప్రాతిపదిక లేని అంకెలు, నిరూపణ లేని ఆరోపణలతో మొత్తం ఉపాధ్యాయ వర్గానికే దురుద్దేశాలు అపాదిస్తూ కథనాలు రాయడం కానీ, రావడం కానీ ఎంతవరకు సమంజసం?20 వేల మంది ఉపాద్యాయుల దూరప్రాంత ప్రయాణంకు అసలు బాధ్యులెవరు? ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే 20 వేల మంది ఉపాధ్యాయులు వందల కిలోమీటర్ల దూర ప్రాంతాల నుంచి వస్తున్నారని, ప్రయాణ అలసట వల్ల బోధనపై శ్రద్ధ చూపలేకపోతున్నారని సదరు వార్తలో పేర్కొన్నారు.ఒక వేళ ఇదే నిజం అనుకుంటే మరి ఈ దుస్థితికి కారణం ఎవరు? అని ఒక సారి

## నెక్కొండ సిఐ ఫణిందర్ తో వెలగ మొక్క నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య

ఆగస్టు 28 ప్రజాదివాస్



వరంగల్ జిల్లా నెక్కొండ పోలీస్ స్టేషన్ ఆవరణంలో నూతన గా విచ్చేసిన సిఐ ఫణిందర్ గారితో అంతర్జాతీయ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య వెలగ పండ్ల మొక్కను నాటించి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఫణిందర్ కి సమ్మయ్య శుభాకాంక్షలు తెలియజేశారు. సిఐ ఫణిందర్ మాట్లాడుతూ... పర్యావరణం పరిరక్షణ కొరకు స్వయం కృషితో మొక్కలను నాటి చెట్లను పెంచాలని నిర్ణయించుకొని మొక్కలకు సంరక్షణ చేసి చెట్లను పెంచడం ముందు తరాలకు ఇతని సేవకు మేలు జరగనుందని సమ్మయ్యను అభినందించారు.

## లక్ష్మీనారాయణ మందిరంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా జంధ్యాల పౌర్ణమి ఉపనయనం

– ఎస్ ఎస్ కే సమాజ్ అధ్యక్షుడు గటడి ఆనంద్ కార్యదర్శి డీకే రాజేష్

ఆగస్టు 28 ప్రజాదివాస్



ఈరోజు ఆర్మూర్ లో లక్ష్మీనారాయణ మందిరం లో ఎస్ ఎస్ కే సమాజ్ వారి ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా దీనిని (జంధ్యాల పౌర్ణమి) మరియు (ఉపనయనంగా) అని కూడా భావిస్తారు. అలాగే ఎస్ ఎస్ కే సమాజ్ క్షత్రియ సమాజ్ అధ్యక్షులు గటడి ఆనంద్ , కార్యదర్శి డీకే రాజేష్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఎంతో అద్భుతంగా రాఖీ పౌర్ణమి ఉత్సవాన్ని క్షత్రియ బంధు మిత్రులు అందరూ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి నివాసంలో రాఖీ కట్టిన అడువాల జ్యోతి

– రక్షాబంధన్ పండగ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెల్లెలిగా రాఖీ కట్టిన జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి

ఆగస్టు 28 ప్రజాదివాస్



రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి చెల్లెలిగా రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.
అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి ఆనందంగా జరుపుకున్నారు.అంతకుముందు శ్రావణ మాసం మూడవ శుక్రవారం సందర్భంగా హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో అడువాల జ్యోతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ సందర్భంగా అడువాల జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, సౌభాగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, సంతోషం నెలకొనాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని కోరుకున్నారు

## 5 టన్నుల పీడీఎస్ బియ్యం పట్టివేత

ఆగస్టు 28 ప్రజాదివాస్




బూర్గంపాడు మండలం గుమ్మూరు వద్ద శుక్రవారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించగా 5 టన్నుల పీడీఎస్ బియ్యం పట్టుబడింది. గుమ్మూరు, ఎన్‌పీ రెడ్డిపాలెం గ్రామాల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసిన బియ్యాన్ని సీతారాంపురంలో విక్రయించేందుకు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.బియ్యంతో పాటు ఆటోను స్వాధీనం చేసుకుని, బొల్లం వెంకటేశ్వర్లుపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

### విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జనతావారధి కార్యక్రమం బిజెపి రాష్ట్ర కార్యాలయ ఇన్‌ఛార్జ్ ఉప్పలపాటి శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది

ఆగస్టు 28 ప్రజాదివాస్



విజయవాడ నగరంలోని చెత్త డ్రైనేజీ మరియు ఇతర పౌర సమస్యలకు సంబంధించి పార్టీ నాయకులు కార్యకర్తల మరియు ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించడం జరిగింది స్థానిక ప్రజల సమస్యల పరిష్కారం తదుపరి చర్యల కోసం పార్టీ నాయకత్వం రాష్ట్ర ప్రభుత్వం మరియు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లే అవకాశాన్ని ఈ కార్యక్రమం కల్పించింది ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర మీడియా ఇన్‌ఛార్జ్ కిలారు దిలీప్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మువ్వల సుబ్బయ్య బీజేవైఎం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గౌటిక శివకృష్ణరెడ్డి అజిత్ సింగ్ నగర్ కృష్ణలంక మరియు గొల్లపూడి మండల అధ్యక్షులు రమేష్ దుర్గా ప్రసాద్ తిరుపతి నాయుడు మరియు ఇతర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విషాహారం తిని మృతి చెందిన ఆడ నెమలికి పోస్టుమార్టం

ఆగస్టు 28 ప్రజాదివాస్



మండలంలోని కమలాపూర్ గ్రామంలో విషాహారం తిని మృతి చెందిన ఆడ నెమలికి శుక్రవారం ఉప్పల్ పశువైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించారు. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు నెమలి మృతదేహాన్ని పశువైద్యశాలకు తరలించారు. పశువైద్యాధికారి డాక్టర్ ఫ్లవర్ మజుందర్ పోస్టుమార్టం నిర్వహించి, నమూనాలను తదుపరి పరీక్షల కోసం సేకరించినట్లు తెలిసింది. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా నెమలి మృతికి గల పూర్తి కారణాలు వెల్లడికానున్నాయి.

## తెలంగాణ కోసం ప్రాణాన్ని తెగించి పోరాడిన ఉద్యమకారుడు తోట సుదర్శన్

ఆగస్టు 28 ప్రజాదివాస్



నర్సంపేట పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు తోట సుదర్శన్ దంపతుల ముద్దుల కూతురు నాడు కెసిఆర్ ఉమ్మడి చెనరావుపేట మండలం గురజాల గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో తోట పరిచయ దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తో కలిసి తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడపాలని కెసిఆర్ కు ఖడ్గాన అందజేసి మద్దతు తెలిపిన ఘటనను స్మరించుకున్నారు. నాటి ఘటనకు 17 ఏళ్లు పూర్తిచేసుకుని నేటి రాఖీ పౌర్ణమి శుక్రవారంతో తెలంగాణ ఉద్యమంలో ఆ ఘటన ప్రత్యేకంగా నిలిచిందని ఉద్యమకారుల కుటుంబం గుర్తు చేసుకున్నారు.

## నీరుకుళ్ళ గ్రామంలో శ్రీ సిద్ది లింగేశ్వర స్వామి ఆలయం నిర్మాణం కోసం విరాళం



ఆగస్టు 28 ప్రజాదివాస్

నీరుకుళ్ళ వాస్తవ్యులు పిట్టల వరుణ్ వారి తల్లి తండ్రులు పిట్టల రాజేందర్ – సుజాత దంపతులు 10116/- పది వేల నూట పదహార్లు ఇవ్వడం జరిగింది.వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు శ్రీ సిద్ది లింగేశ్వర స్వామి వారి దీవెనలు ఉండాలని జీవితంలో ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కోరుకుంటూ ఈ సందర్భంగా నీరుకుల్లా గ్రామ సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మానగాని శంకర్, తాటిపర్తి మోహన్ రావు,పిట్టల ప్రభాకర్,పిట్టల సూరయ్య, దగ్గు సమ్మారావు,లక్కర్సు రాజశేఖర్, లొల్లాటి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ నాయకుడు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కు రాఖీ కట్టిన సోదరీమనులు

ఆగస్టు 28 ప్రజాదివాస్



నర్సంపేట పట్టణంలో రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కు బీసీ సోదరీమనులు నర్సంపేట పట్టణంలోని తన నివాసంలో రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ రాఖీ పండుగ సందర్భంగా నాకూ రాఖీ కట్టిన సోదరీమనులతో పాటు వరంగల్ జిల్లా మరియు నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు.

## హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి రాఖీ కట్టిన చిన్నారులు

ఆగస్టు 28 ప్రజాదివాస్




రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని బాలసముద్రంలోని 'మల్లికాంబ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్లీ హ్యాండీక్యాప్డ్ అండ్ డిసేబిలిటీస్' ఆశ్రమానికి చెందిన చిన్నారులు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆయనకు రాఖీలు కట్టి తమ సోదరభావాన్ని చాటుకున్నారు. వెంకట్రామ్ రెడ్డి చిన్నారులను ఆప్యాయంగా పలకరించి, వారితో కాసేపు సమయం గడిపారు. అనంతరం వారికి మిఠాయిలు తినిపించి, బహుమతులు అందజేశారు. ఆశ్రమ నిర్వాహకులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నోటీసులు జారీ.. చర్యలు గల్లంతు..

## అక్రమ నిర్మాణానికి అధికారుల అండదండలా..

- టౌన్ ప్లానింగ్ అధికారులు కనుసన్నల్లో అక్రమ నిర్మాణం..
- నోటీసులతో సరిపెడుతున్న అధికారులు.. ఆగని నిర్మాణాలు..
- నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న బాలరాజు రెడ్డి నగర్ పాత ఇంటిపై అక్రమ నిర్మాణం..
- అక్రమ నిర్మాణాలకు అధికారుల అండదండలు..
- అందినకాడికి దండుకుంటున్న టౌన్ ప్లానింగ్ అధికారులు..








ఆగస్టు 28 ప్రజాదివాస్

ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని నాగారం డివిజన్‌లో అక్రమ నిర్మాణాల ఆరోపణలు అధికారుల పనితీరుపై నిలువెత్తు సాక్షిగా తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఘట్కేసర్ సర్కిల్ లోని టౌన్ ప్లానింగ్ అధికారులు మున్సిపల్ నిబంధనలు, భవన నిర్మాణ అనుమతులను పక్కనపెట్టి పాత ఇంటిపై అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నా.. ఘట్కేసర్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణకు చర్యలు తీసుకోవడంలో జాప్యం ఎందుకు.. మండిపడుతున్న స్థానిక ప్రజలు. ఇక వివరాల్లోకి వెళితే.. నాగారం డివిజన్ లోని నాగారం నుంచి రాంపల్లి మెయిన్ రోడ్డులో గల బాలరాజు రెడ్డి నగర్ కాలనీలోని ఏకంగా ఒక పాత ఇంటిపై నిబంధనలకు విరుద్ధంగా అదనపు అంతస్తుల నిర్మాణ పనులు కొనసాగుతున్నా పట్టించుకునే నాధుడు లేదా అనే సందేహం కలుగుతున్నది.. ఈ అక్రమ నిర్మాణాలపై సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారి ఏ సి పి శ్రీధర్ ను వివరణ కోరితే ఒకే అని సమాధానం తప్పా..లేదా నోటీసులు ఇస్తున్నాం అంటూ కాలయాపన చేస్తూ నిర్మాణ దారుడికి వంతపాడుతూ అందినకాడికి దండుకుంటూ.. అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్న వైనం ఘట్కేసర్ సర్కిల్ లోనే.. మరి ఈ పాత ఇంటిపై నిర్మాణంపై కొత్త అంతస్తులు చేపట్టేందుకు అనుమతి ఉందా మంజూరైన ప్లాన్ ప్రకారమే నిర్మాణం జరుగుతోందా ఈ భవన నిర్మాణ విస్తీర్ణం ఎంత.. సెట్ బ్యాక్‌లు, నిబంధనలకు లోబడి ఉన్నాయా అనే ప్రశ్నలు స్థానికుల నుంచి వెల్లువెత్తుతున్నాయి. ఈ పాత ఇంటి పై నిర్మాణం జరుగుతుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు ఏం చేస్తున్నారు పాత భవనంపై అదనపు అంతస్తులు నిర్మించే సమయంలో భవన సామర్థ్యం, నిర్మాణ భద్రత, సెట్‌బ్యాక్‌లు, అనుమతులు, నిర్మాణ విస్తీర్ణం తదితర అంశాలను అధికారులు పరిశీలించాల్సిన అంశం.. అయితే బాలరాజు రెడ్డి నగర్‌లో అక్రమ నిర్మాణ పనులు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందని స్థానికులు అంటున్నారు.నిర్మాణం పూర్తయిన తర్వాత కొలతలు వేసి చర్యలు తీసుకోవడం కాదు.. పనులు జరుగుతున్నప్పుడే నిబంధనలను పరిశీలించాల్సిన బాధ్యత అధికారులదే అని వారు స్పష్టం చేస్తున్నారు. ఈ పాత ఇంటి పై 'పలుకుబడి' ఉందని ప్రచారం.. మరి టౌన్ ప్లానింగ్ అధికారుల మౌనం ఎందుకు సదరు నిర్మాణదారుడికి మున్సిపల్ ఆఫీస్ లో పలుకుబడి ఉందనే ప్రచారం స్థానికంగా జరుగుతోంది. ఈ కారణంగానే నిర్మాణంపై అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక నిర్ధారణ లేదు.అయినా.. ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో అధికారులు మౌనం వీడి నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, ప్లాన్, నిర్మాణ విస్తీర్ణంపై స్పష్టత ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ఈ భవనానికి మంజూరైన అనుమతులు, అదనపు అంతస్తులకు అనుమతి, నిర్మాణ విస్తీర్ణం, సెట్‌బ్యాక్‌లు తదితర అంశాలపై అధికారులు సమగ్రంగా తనిఖీ చేయాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నట్లు తేలితే పనులను తక్షణమే నిలిపివేసి, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.అక్రమ నిర్మాణాలను ప్రారంభ దశలోనే అడ్డుకోకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే.. భవిష్యత్‌లో ఇలాంటి నిర్మాణాలకు మరింత ఊతమిచ్చినట్లవుతుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా టౌన్‌ప్లానింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ నిర్వహించి వాస్తవాలను బహిర్గతం బహిర్గతం చేయాల్సిన సంబంధిత అధికారులే నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అంటూ స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# బాధిత మహిళలకు సోదరుడిగా అండగా నిలిచిన తీన్మార్ మల్లన్న గారికి రాఖీ కట్టిన రాజేంద్రనగర్ మహిళలు



ఆగస్టు 28 ప్రజాదివాస్

తమ జీవితాల్లో అత్యంత క్లిష్ట పరిస్థితులు ఎదురైన సమయంలో సోదరుడిలా అండగా నిలిచిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారికి రాజేంద్రనగర్ ఇండ్ల బాధిత మహిళలు రాఖీ పండుగ సందర్భంగా రాఖీలు కట్టి తమ ప్రేమాభిమానాలు, కృతజ్ఞతలను వ్యక్తం చేశారు.

రాజేంద్రనగర్ ప్రాంతంలో తమ ఇండ్లను అక్రమార్కులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని బాధిత మహిళలు తీన్మార్ మల్లన్న గారికి విన్నవించగా, ఆయన వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాలకు అండగా నిలిచారు. వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు న్యాయం జరిగే వరకు పోరాడతానని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ, తమకు ఎవరూ తోడుగా నిలవని సమయంలో మల్లన్న గారు సోదరుడిలా ముందుకొచ్చి ధైర్యం చెప్పారని, తమ హక్కుల కోసం పోరాడారని పేర్కొన్నారు. అందుకే రాఖీ పండుగ రోజున ఆయనకు రాఖీ కట్టి తమ సోదరుడిగా భావిస్తున్నామని తెలిపారు.ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉండే నాయకుడిగా తీన్మార్ మల్లన్న గారు ఎల్లప్పుడూ బాధితులకు అండగా నిలుస్తూ సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటం చేస్తున్నారని మహిళలు కొనియాడారు.

# రాఖీ పండుగ వేళ..

## కౌకుట్ల జీవన్ రెడ్డికి అక్కా, చెల్లెల రాఖీల వెల్లువ

ఆగస్టు 28 ప్రజాదివాస్



ఘట్కేసర్ సర్కిల్ పరిధి నాగారం డివిజన్‌లో రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదరీమణులు నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కౌకుట్ల జీవన్ రెడ్డికి రాఖీలు కట్టి తమ రాఖీ బంధాన్ని,ఆత్మీయతను చాటుకున్నారు. ఒక అన్నగా, ఒక తమ్ముడిగా సోదరీమణుల ప్రేమాభిమానాలను స్వీకరించిన జీవన్ రెడ్డి, అక్కా చెల్లెలు ప్రేమాభిమాలతో వారి ఆశీర్వాదాలను పొందడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..రక్షా బంధన్ (రాఖీ పౌర్ణమి) అనేది అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉండే ప్రేమానురాగాలకు, రక్షణకు ప్రతీకగా జరుపుకునే పవిత్రమైన పండుగనీ, 'రాఖీ' అనగా రక్షణ బంధం. సోదరి తన అన్న లేదా తమ్ముడి మణికట్టుకు పవిత్రమైన దారాన్ని (రాఖీ) కట్టి, వారి ఆయురారోగ్యాల కోసం నిరంతరం ప్రార్థిస్తుందనీ కొనియాడారు. ఈ రక్షాబంధన్ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ మహిళా మణులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పెన్షన్లకు ఆగస్టు 31లోగా దరఖాస్తు చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ పాండు

ఆగస్టు 28 ప్రజాదివాస్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత సామాజిక భద్రత పింఛన్ల పథకం--2026 కింద అర్హులైన వారికి కొత్తగా పింఛన్లు మంజూరు చేయనున్నట్లు అదనపు కలెక్టర్ పాండు తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో చేయూత పింఛన్లకు సంబంధించిన పోస్టర్, బ్యానర్, కరపత్రాలను అదనపు కలెక్టర్ పాండు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జానకిరెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యారావుతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ.. జిల్లాలోని అర్హులైన వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, రక్త సంబంధిత దివ్యాంగులు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులకు ప్రభుత్వం చేయూత సామాజిక భద్రత పింఛన్లు అందిస్తోందన్నారు. కొత్తగా పింఛన్ పొందేందుకు అర్హత ఉన్న వారు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

**వితంతువులు:**
18 సంవత్సరాలు పైబడిన వారు, భర్త మరణ ధృవీకరణ పత్రం కలిగి ఉన్న వారు అర్హులు.

**ఒంటరి మహిళలు:**
18 సంవత్సరాలు పైబడి భర్తతో విడిపోయి లేదా వదిలివేయబడి కనీసం ఒక సంవత్సరం పూర్తయిన వారు అర్హులు. గ్రామీణ ప్రాంతాల్లో 30 సంవత్సరాలు, పట్టణ ప్రాంతాల్లో 35 సంవత్సరాలు పైబడిన అవివాహిత మహిళలు కూడా అర్హులని తెలిపారు.

**దివ్యాంగులు:**
వయస్సుతో సంబంధం లేకుండా అర్హత ఉంటుంది. సంబంధిత ధృవీకరణ పత్రం ద్వారా కనీసం 40 శాతం వైకల్యం ఉన్నట్లు నిర్ధారణ కావాలి.

**రక్త సంబంధిత దివ్యాంగులు:**
తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి, హీమోఫీలియా వ్యాధులతో బాధపడుతున్న వారు అర్హులు. సంబంధిత ధృవీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలి.

**కల్లుగీత కార్మికులు:**
50 సంవత్సరాలు పైబడి, కల్లుగీత కార్మికుల సహకార సంఘ సభ్యత్వంతో పాటు ఎక్సైజ్ శాఖ ధృవీకరణ కలిగి ఉండాలి.

**చేనేత కార్మికులు:**
50 సంవత్సరాలు పైబడిన వారు అర్హులు. చేనేత, జౌళి శాఖ ధృవీకరణ ఉండాలి.

**ఫైలేరియా బాధితులు:**
రెండో, మూడో దశ ఫైలేరియా వ్యాధితో



బాధపడుతున్న వారు అర్హులని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పట్టణ ప్రాంతాల్లో వార్డు అధికారులు, పురపాలక కమిషనర్లు దరఖాస్తులను స్వీకరిస్తారని తెలిపారు.చేయూత అధికారిక అంతర్జాల వేదికలోని "చేయూత దరఖాస్తు పత్రాలు" విభాగం ద్వారా దరఖాస్తు పత్రాలను పొందవచ్చని తెలిపారు.అర్హులైన ప్రతి వితంతువు, ఒంటరి మహిళ దరఖాస్తు చేసుకునేలా మహిళా సమాఖ్యల సహకారంతో దరఖాస్తు ప్రక్రియలో, అవసరమైన ధృవపత్రాల విషయంలో సహాయం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కొత్తగా పింఛన్ పొందేందుకు అర్హులైన వారు ఆగస్టు 31లోగా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ పాండు కోరారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం ప్రయోజనం అందేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

# మహిళల సాధికారతకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండ: బండి రమేష్

- కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

ఆగస్టు 28 ప్రజాదివాస్



కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ మహిళా నాయకురాళ్లు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ కి రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బండి రమేష్ మహిళలకు రక్షాబంధన్ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహిళలు అన్ని రంగాల్లో సాధికారత సాధించి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.మహిళల అభ్యున్నతి, సంక్షేమం కోసం ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. పార్టీలకు అతీతంగా మహిళలకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని బండి రమేష్ హామీ ఇచ్చారు.రాఖీ కట్టిన మహిళలను ఆత్మీయంగా ఆశీర్వదించిన బండి రమేష్ , మహిళలు కుటుంబంతో పాటు సమాజం, రాజకీయాలు, విద్య, ఉద్యోగం, వ్యాపారం తదితర అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలకు విలువ లేదా..

- జహీరాబాద్ ఏరియా ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలి
- పోలీసుల తీరుపైనా సమగ్ర విచారణ జరపాలి: తెలంగాణ రక్షణ సేన జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ వేణుమాధవ్

ఆగస్టు 28 ప్రజాదివాస్

సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం సజ్జాపూర్ గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దళిత కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి చెందిన ఘటనలో వైద్య, పోలీసు శాఖల నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ నెమలికొండ వేణుమాధవ్ డిమాండ్ చేశారు కోహీర్ మండలం ఖానాపూర్‌లో జిల్లా నాయకులు జానమ్మ కృష్ణారెడ్డి నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రమాదంలో మృతి చెందిన వారి మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించేందుకు జహీరాబాద్ ఏరియా ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో కుటుంబ సభ్యులు గంటల తరబడి ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. అత్యవసర సమయంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డ్యూటీ వైద్యులు, సంబంధిత అధికారులు అందుబాటులో లేకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజల ప్రాణాలకు విలువ లేదా" అని వేణుమాధవ్ ప్రశ్నించారు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటువంటి పరిస్థితులు నెలకొనడం దురదృష్టకరమన్నారు. ఆసుపత్రిలో వైద్యుల కొరత, అత్యవసర సేవల నిర్వహణపై ఉన్నతాధికారులు వెంటనే దృష్టి సారించాలని కోరారు.అదేవిధంగా సజ్జాపూర్ రోడ్డు ప్రమాద ఘటనలో పోలీసుల వ్యవహారశైలిపై కూడా బాధిత కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు. కేసు నమోదు, దర్యాప్తు విషయంలో నిర్లక్ష్యం జరిగి ఉంటే ఉన్నతాధికారులు వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు



తగిన నష్టపరిహారం ఇప్పించాలని, ప్రభుత్వం తరఫున కూడా ఆర్థిక సహాయం అందించాలని కోరారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు వారి తరఫున పోరాటం కొనసాగిస్తామని వేణుమాధవ్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు మద్ది శ్రీనివాస్‌రెడ్డి, శంకర్ నాయక్, జానమ్మ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.